www.vishalabharati.com
epaper:vishalabharati.com

బుధవారం, 24.04.2023
హైదరాబాద్
సంపుటి: 2, సంచిక: 192

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా
# హనుమాన్ శోభాయాత్రలు
### అంజనీ పుత్రుడి నామస్మరణతో మారుమోగిన గల్లీలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా శోభాయాత్రలు కనుల పండువగా జరిగాయి. యాత్ర జరిగే భాగ్యనగర గల్లీలు జై హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి. కాషాయ జెండాలు రెపరెపలాడాయి. జిల్లాల్లోనూ హనుమాన్ శోభాయాత్రలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆంజనేయ స్వామి శోభాయాత్ర భక్తుల మధ్య కోలాహలంగా జరిగింది. భాగ్యనగరంతో పాటు పలు జిల్లాలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని జై హనుమాన్ నామస్మరణతో మార్మోగించారు. మిగతా 2లో

- తెలంగాణలో ఇదే నడుస్తోంది
- పవర్ ఎవరికీ శాశ్వతం కాదు
- కాంగ్రెస్ పదేండ్లు పవర్ లో లేదు
- ఆ పార్టీ మొత్తానికే లేకుండా పోయిందా?
- ప్రజలు మోసపోయి కాంగ్రెస్ కు ఓటేశారు
- కేసీఆర్ అంటే హిస్టరీ ఆఫ్ తెలంగాణ
- నన్ను తగ్గించేందుకు చాలా మంది ట్రై చేశారు
- నేను పెరగాల్సిన ఎత్తు పెరిగాను

**లైవ్ షోలో కేసీఆర్**



# దేవుడిమీద ఒట్లు.. కేసీఆర్ మీద తిట్లు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్నది దేవుడి మీద ఒట్లు.. కేసీఆర్ మీద తిట్లు అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి, ఇతరులు వాగ్దానాలు నెరవేర్చలేక.. పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి తప్పదని ఇలా తమ ఫ్రస్టేషన్‌ను చూపిస్తున్నాయని అన్నారు. మరోవైపు కాంగ్రెస్ సభలు అన్నీ అట్టర్‌ప్లాఫ్ అవుతున్నాయని పేర్కొన్నారు. ఓ మీడియా ఛానల్‌లో బిగ్ డిబేట్‌లో పాల్గొన్న కేసీఆర్.. కాంగ్రెస్, బీజేపీది రాజకీయ వికృత క్రీడ అని విమర్శించారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చిందని.. ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌ను గెలిపించారని తెలిపారు. కేసీఆర్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ అని చెప్పారు. కేసీఆర్‌ను తగ్గించాలని చాలామంది ప్రయత్నాలు చేసి భంగపడ్డారని అన్నారు. నేను పెరగాల్సిన ఎత్తు పెరిగాను.. నన్ను తగ్గించడమనేది ఉండదు. ఇది కాంగ్రెస్, బీజేపీ చిలిపి రాజకీయ క్రీడ అని ఆయన పేర్కొన్నారు.

అజ్ఞానం, అహంకారపూరితంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని కేసీఆర్ అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని ముఖ్యమంత్రి శాసనసభలో అన్నారని గుర్తు చేశారు. ఆ ఆలోచన ఎంతటి వికృతమైందని అభిప్రాయపడ్డారు.

### కాళేశ్వరంలో ధోకా ఉండదు..

'దేవాదుల కట్టామని చెప్పిన తెలుగు దేశం, కాంగ్రెస్ ప్రభుత్వం కావచ్చు.. వాళ్లు చేసిన ప్రయత్నంలో కూడా నీళ్లు పోతున్నా ఆనకట్ట కూడా కట్టలేదు. గోదావరిలో నీళ్లుపోతయ్ కానీ.. దేవాదులకు నీళ్లు రావు. ముఖ్యమంత్రిగా నేను అయ్యాక నీళ్లు ఎలా తీసుకోవాలంటే.. తక్కువ ముంపుతో తీసుకొని.. వరద సమయంలో వచ్చిన వాటిని తీసుకొని వాడుకోవాలనేది స్ట్రాటజీ. దానికి మూడు బ్యారేజీలు. ఎల్లంపల్లి, మిడ్‌మానేరును పూర్తి చేయాలి. ఒక బ్యారేజ్ నుంచి మరో బ్యారేజ్‌కి తీసుకుంటూ.. గోదావరిని సజీవం చేసుకుంటూ నీళ్లను గడ్డ మీదుకు తెచ్చుకోవాలి. ఎల్లంపల్లి నుంచి మిడ్‌మానేరు-అన్నపూర్ణ-రంగనాయకసాగర్-మల్లన్నసాగర్-కొండపోచమ్మ సాగర్. ఈ క్రమంలో ప్రతి స్టేజీలో లక్షల ఎకరాల్లో నీళ్లు వస్తయ్. మిడ్‌మానేరు ఎస్సారెస్పీ పాత ఆయకట్టుకు నీరిస్తది. అప్పర్ గోదావరి నుంచి బాబ్లీ తదితర అనేక చెక్‌డ్యామ్‌లు కట్టుకొని నీళ్లు తీసుకుంటుంది. తెలంగాణ రాక ముందు, కాళేశ్వరం లేకముందు కనీసం పది-14 సంవత్సరాలు శ్రీరాంసాగర్ ఎండిపోయింది. అప్పుడు మేము ఏం ఆలోచించామంటే.. శ్రీరాంసాగర్, నిజాంసాగర్, సింగూరుకు కాళేశ్వరం ద్వారా అవసరం అనుకుంటే సరఫరా చేయాలని నిర్ణయించాం. ఎస్సారెస్పీ ఆయకట్టు సంపూర్ణంగా ఉండాలి. ఆ తర్వాత పాత మెదక్ జిల్లా. సింగూరు నుంచి నిజాంసాగర్‌కు వెళ్లి నిజామాబాద్ జిల్లా సుభిక్షంగా ఉంటది. ఎస్సారెస్పీ పునరుజ్జీవంతో ఆయకట్టు సేఫ్‌గా ఉంటుంది. అలా 40లక్షల ఎకరాలకు కాళేశ్వరం ప్రాజెక్టు ధోకా లేదు' అని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ 10 ఏండ్లు అధికారంలో లేదు.. ఆ పార్టీ పోయిందా? అని ప్రశ్నించారు. ఎవరి టైమ్ కోసం వాళ్లు వెయిట్ చేస్తుంటారు. కచ్చితంగా వాళ్ల టర్న్ వస్తుంది. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడు. వాళ్ల ఆలోచన సరళి మారుతుంది. కృత్రిమంగా చేసే ఆరోపణలు, ఇటువంటి ప్రయత్నాలు బెడిసికొడతాయని అన్నారు. ఇలాంటివి ఎప్పుడు చరిత్రలో ఎప్పుడు సక్సెస్ కాలేదని.. ఇప్పుడు కూడా కావని అన్నారు.

'రాజకీయాల్లో కొన్ని సందర్భాలు ఉంటాయి. విలీనం చేస్తామని చెప్పిన మాట వాస్తవం.. నేను చెప్పిన మాట వాళ్లు విననది వాస్తవం. జూన్ 2వ తేదీన అపాయింట్మెంట్ డే పెట్టారు. రెండు రాష్ట్రాలు అయిపోయిన తర్వాత కంబైన్డ్ స్టేట్‌లో ఎన్నికలు పెట్టడం కరెక్ట్ కాదు.. ఇది తలాతోక లేని వ్యవహారం అని చెప్పా. కానీవాళ్లు వినలేదు. తదననంతరం నేను విలీనం చేయడానికి ఒప్పుకోలేదు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచాం..అధికారంలోకి వచ్చాం.. ఇప్పుడు వాళ్లు అధికారంలోకి వచ్చారని అన్నారు.' అని అన్నారు.

ఢిల్లీ మద్యం పాలసీలో స్కామ్ ఏమీ లేదని.. అసలు అది స్కామ్ కాదని..నరేంద్ర మోదీ పొలిటికల్ స్కీమ్ అని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు మండిపడ్డారు. టీవీ9 డిబెట్‌లో పాల్గొన్న ఆయన ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'లిక్కర్ స్కామ్ బోగస్. ఇది నరేంద్ర మోదీ సృష్టి. ఇందులో స్కామ్ ఎక్కడుంది. లిక్కర్ పాలసీ ఢిల్లీ ప్రభుత్వానిది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పాలసీ ఉంటుంది. ఇది స్కామ్ ఎలా అవుతుంది. నా కూతురు కడిగిన ముత్యంల బయటకు వస్తుంది. ఆమెకు సంబంధం లేదు. ఏమాత్రం సంబంధం లేదు. ఆమెను మొట్టమొదట విట్‌నెస్ కింద అని సీబీఐ వాళ్లు వచ్చారు. ఇవాళ అపరాధి అంటున్నరు. మిగతా 2లో



# బీఆర్ఎస్ హయాంలో పాలమూరుకు అన్యాయం

- రుణమాఫీ చేసి తీరుతాం
- చేస్తే బీఆర్ఎస్ మూసేస్తారా?
- కేసీఆర్, హరీశ్ రావుకు రేవంత్ ప్రతి సవాల్
- ఈ సారి జోగులాంబ మీద ఒట్టేసిన సీఎం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



బీఆర్ఎస్ హయాంలో పాలమూరు నేలకు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికే ఆదర్శవంతమైన నాయకులను ఇచ్చిన గడ్డ పాలమూరు అని కొనియాడారు. 70 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి పదవి ఇక్కడి బిడ్డకు దక్కిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్ మాట్లాడారు. గతంలో కరీంనగర్‌లో ఓటమి భయంతోనే.. కేసీఆర్ పాలమూరు ఎంపీగా పోటీ చేశారని ఎద్దేవా చేశారు.

"పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను పార్లమెంట్‌కు పంపిస్తే.. వారికి అన్యాయం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది. దొంగలకు సద్ది మూటలు మోసే నేతలు మన జిల్లాలో కొందరు ఉన్నారు. అలాంటి వారితో జాగ్రత్త. డి.కె.అరుణ, ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌తో నాకు వివాదం ఏమీ లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల భాజపా అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదు. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్‌కు రాజీనామా చేస్తే.. మేం అండగా నిలబడ్డాం. దొరల పెత్తనాన్ని సహించలేక రాజీనామా చేస్తున్నానని ఆయన అన్నారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా కొట్లాడాలంటే ప్రవీణ్ కాంగ్రెస్‌లోకి రావొచ్చు కదా. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా ఆర్.ఎస్ ప్రవీణ్‌ను నియమించాలనుకున్నాం. కానీ, ఆయన తిరస్కరించారు. ఆయన ఐపీఎస్‌గా ఉండి ఉంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం డీజీపీగా నియమించేది.

బీఆర్ఎస్ ను 4 కోట్ల తెలంగాణ ప్రజలు గోతిలో పూడ్చిపెట్టారు. మోదీ ఒకరకంగా మోసం చేస్తే.. కేసీఆర్ మరో రకంగా మోసం చేశారు. మిగతా 2లో



# కేసీఆర్ శకం ముగిసింది

- కేసీఆర్ నల్లగొండ జిల్లాను నాశనం చేసిండు
- జలాల పంపిణీలో తెలంగాణ కి అన్యాయం
- నల్లగొండ భువనగిరి లో బీఆర్ఎస్ కి డిపాజిట్ కూడా రాదు
- బీజేపీది మత రాజకీయం
- ఇండియా కూటమిదే అధికారం
- నల్లగొండ క్యాంపు కార్యాలయంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

వివరాలు 2లో

# 10-12 ఎంపీ సీట్లు ఇవ్వండి

- కేసీఆర్ పాలన మళ్లీ వస్తుంది
- మోసాల కాంగ్రెస్ పార్టీని మళ్లీ నమ్మొద్దు
- ఎన్డీయేకు 220 సీట్లే వస్తాయి
- యూపీఏకే 150 సీట్లే వస్తాయి
- బీఆర్ఎస్ కు ఎక్కువ సీట్లు వస్తే జాతీయ పార్టీలు దిగొస్తాయి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2లో



## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా
# రఘురాంరెడ్డి రామసాయం

- భట్టికి మళ్లీ మొండి చేయి
- పంతం నెగ్గించుకున్న పొంగులేటి
- రాయల్ నాగేశ్వర్ రావు పేరు తెరమీదకు తెచ్చిన భట్టి
- పక్కకు పెట్టిన కాంగ్రెస్ అధిష్ఠానం
- బెంగళూరులో క్లైమాక్స్ కు చేరిన పంచాయితీ
- నిరాశతో వెనుదిరిగిన డిప్యూటీ సీఎం



వివరాలు 2లో

# దీదీకి ధైర్యం లేదు

- అందుకే పౌరసత్వం విషయంలో జోక్యం చేసుకోవడం లేదు
- బంగ్లాదేశ్ నుంచి హిందువులు, బౌద్ధులకు పౌరసత్వం ఇస్తే ఇబ్బంది ఏమిటి?
- తమ రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే బెంగాల్ ప్రజలు మోడీకి ఓటేయాలి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కాంగ్రెస్‌కు కానీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి కానీ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టంలో జోక్యం చేసుకునే ధైర్యం లేదని భాజపా అగ్ర నాయకుడు అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "బంగ్లాదేశ్ నుంచి వచ్చిన హిందువులు, బౌద్ధులకు భారత్‌లో పౌరసత్వం ఇస్తే.. మీకు వచ్చిన సమస్య ఏంటని అడుగుతున్నాను. తమ రాష్ట్రంలోకి చొరబాటుదారులు ప్రవేశించకుండా అడ్డుకోవాలని బెంగాల్ ప్రజలు కోరుకుంటే, మిగతా 2లో

# కేజ్రీవాల్, కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

- ఢిల్లీ మద్యం విధానంలో ఎన్నో అవకతవకలు జరిగాయి
- మే 7న ఇద్దరినీ హాజరు పరచాలని కోర్టు ఆదేశం
- లిక్కర్ స్కామ్ కేసులో కవిత హస్తం ఉంది



వివరాలు 2లో

# దేవుడిమీద ఒట్లు.. కేసీఆర్ మీద తిట్లు

మొదటిపేజీ తరువాయి

మూడు సంవత్సరాల నుంచి అదే ప్రశ్న. ఇంకో ప్రశ్న లేదు. ఎక్కడా రూపాయి రికవరీ లేదు. ఢిల్లీ ముఖ్యమంత్రిని తీసుకెళ్లి జైలులో పెట్టారు' అన్నారు.

### నియంతృత్వానికి పరాకాష్ట

'అది నియంతృత్వానికి పరాకష్ట. ఒక ముఖ్యమంత్రికి బెయిల్ ఇవ్వరా? ముఖ్యమంత్రి పారిపోతాడా? కవిత ఎమ్మెల్సీ. పారిపోతదా? ఎంపీ, ఎమ్మెల్యేలకు బెయిల్ ఇవ్వకుండా సంవత్సరాల తరబడి, నెలల తరబడి. ఈ దేశంలో ఏం జరుగుతుంది. ఇందులో ఏం స్కామ్ లేదు. రూపాయి రికవరీ కాలేదు. ఎవడు ఎవరికి ఇచ్చింది పట్టుకున్నది లేదు. అంతా గాలిలో కట్టుకథ అల్లి.. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డంపెట్టుకొని.. ఆయనతో ఆర్డర్ ఇప్పించి.. ఇది స్కామ్.. పరిశోధన చేయాలని చెప్పి.. సీబీఐ, ఈడీకి ఇచ్చి అనవసరంగా అమాయకులను నరేంద్ర మోదీ శిక్షిస్తున్నడు. నరేంద్ర మోదీ దుకాణం 700 మంది ప్రజాప్రతినిధుల ఇతర రాజకీయ పార్టీల నుంచి గుంజుకున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు ప్రభుత్వాలను కూల్చారు. మన పక్కనే కర్నాటకలో కూల్చారు. మధ్యప్రదేశ్‌లో కూల్చారు' అన్నారు.

### బీఎల్ సంతోష్‌పై కేసు పెట్టామనే కక్ష్యతోనే కవిత అరెస్ట్..

'అందులో భాగంగా తెలంగాణలో దుకాణం పెట్టడానికి వచ్చారు. ఎమ్మెల్యేలను కొనాలి. వాళ్లు దొరికితే పట్టి జైలులో పడేశాం. బీజేపీ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ అని ఎవరైతో ఉన్నారో.. దీనికి మూలసూత్రధారి కాబట్టి.. ఢిల్లీలో ఉండే బీజేపీ సెంట్రల్‌లో కూర్చుంటాడని పోలీసులను పంపాం. బీఎల్ సంతోష్‌పై కేసు పెట్టామని.. కక్ష్య పెట్టుకొని నా కూతురుపై కేసు పెట్టడమేంది. ఆడపిల్ల అని చూడకుండా నిర్బంధించి.. ఎన్నికలకు ముందు కేసీఆర్ అపఖ్యాతి పాలు చేస్తే మనకేమో వస్తదని బీజేపీ అనుకున్నది. దాని ఫలితం అనుభవిస్తారు కదా? ఘోరమైన పాపకృత్యం



మోదీ చేశారు. కేసులో ఆరోపణలున్న వ్యక్తే బీజేపీకి రూ.50కోట్లు ఎన్నికల బాండ్లు ఇవ్వగానే రిలీజ్ చేశారు. దానికి ఏం చేస్తారు. అసలు అది స్కామ్ కాదు.. నరేంద్ర మోదీ పొలిటికల్ స్కీమ్. ఢిల్లీ మద్యం పాలసీలో స్కామే లేదు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన కుట్రే. అమాయకులను వేధిస్తున్నది. మూడుసార్లు పరాభవానికి గురైన అరవింద్ కేజ్రీవాల్ చేతులో ఘోర పరాభావానికి గురయ్యారు. అక్కడ ఆయనను.. ఇక్కడ మమ్మల్ని ఇబ్బంది పెట్టేందుకు ఇద్దరిని అరెస్టు చేశారు. కేజ్రీవాల్, కవిత కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. నాకు నమ్మకం ఉంది' అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌పై ప్రతిపక్షాలపై చేస్తున్న విమర్శలను కేసీఆర్ కొట్టిపడేశారు. టీవీ9 డిబేట్‌లో పాల్గొన్న బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టుపై కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టును మీరే డిజైన్ చేశారా? అన్న ప్రశ్నకు కేసీఆర్ సమాధానమిచ్చారు. కేసీఆర్ మాట్లాడుతూ.. 'మేం డిజైన్ చేయలేదు. వాళ్ల విజ్ఞానానికి వదిలేయాలి. మూర్ఖత్వానికి పరాకాష్ట. ఇంజినీరింగ్ భాషే రాదు. రాజకీయ నాయకులు స్ట్రాటజిస్టులే తప్ప.. డిజైన్ చేసేవాళ్లం కాదు' అన్నారు. ఇంకా ఆయన స్పందిస్తూ.. 'ప్రాణహిత చేవెళ్ల పథకాన్ని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఇందులో మొత్తం పెట్టిన ప్రాజెక్టుల కెపాసిటీ 14 టీఎంసీలు. ఒక పంపు పోస్తే మరో పంపు అందుకోవాలి. కరెంటు పోతే గోవిందా. వాళ్లకు నీరిచ్చే ఉద్దేశం లేదు. కానీ, మేం నీళ్లు తీసుకోవాలి. 14 టీఎంసీలు కాదు.. రీ డిజైన్ చేయాలని అధికారులకు చెప్పాం. తెలంగాణ నేపథ్యంలో.. రాష్ట్రానికి నీళ్లు వచ్చేలా మలచాలని ఆదేశం ఇచ్చాను. దటీజ్ స్ట్రాటజీ బై కేసీఆర్. బైది గవర్నమెంట్. నీళ్లు రావాలని స్ట్రాటజీ చెప్పిన. సబ్జెక్టు ఏంటంటే.. నీళ్లు తీసుకోవాలంటే ఎట్లా తీసుకోవాలి. ఆయన తమ్మిడిహట్టి నుంచి తీసుకుంటానని చెప్పారు. ఇదో కుట్ర. ప్రధాన గోదావరిపైకి తెలంగాణను రానివ్వరు. తమ్మిడిహట్టి నుంచి కిందికి 100150 టీఎంసీలు ధవళేశ్వరం వెళ్లాలి. తెలంగాణను అక్కడ ముట్టుకోనివ్వరు' అన్నారు.

### కాళేశ్వరం నిర్మాణానికి లైడార్ సర్వే చేయించాం..

'మేం ఏం చేశామంటే.. మా ఇంజినీర్లకు చెప్పి సర్వేలు చేయించడమే కాకుండా.. కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ వాటర్ కమిషన్‌కు సబ్సిడరీగా ఉండే వ్యాప్‌కోస్‌ను పిలిపించాం. నేను డిజైన్ చేయలేదు. వ్యాప్‌కోస్ కంప్లీట్‌గా సర్వే చేసింది. వారికి డబ్బులు పే చేశాం. చివరలో ఏమన్నారంటే ఖచ్చితమైన సర్వే వివరాలు రావాలంటే.. లైడార్ సర్వే చేయించాలని చెప్పారు. అప్పుడు రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతి తీసుకొని అప్పుడు రూపకల్పన చేశాం. వీటికి సంబంధించి లారీల కొద్ది ఫైల్స్ ఉంటాయ్. ఆ తర్వాత వాళ్లు చెప్పింది ఏంటంటే.. తమ్మిడిహట్టి వద్ద తీసుకోవడం తప్పు. ఇదే విషయాన్ని సీడబ్ల్యూసీ, వ్యాప్‌కోస్ రిపోర్ట్ ఇచ్చింది. ఎక్కడ తీసుకోవాలంటే ప్రాణహిత తర్వాత తీసుకోవాలి. ప్రాణహిత గోదావరిలో కలిసిన తర్వాత తీసుకోవాలని మేడిగడ్డ వద్ద. ఆంధ్రప్రదేశ్ ఉన్న సందర్భంలో ఎక్కడ చిన్న ఆనకట్ట కూడా కట్టలేదు. డైరెక్ట్‌గా ఎస్సారెస్పీ నుంచి ధవళేశ్వరం వరకు ఎక్కడా చుక్క నీరు ఆగదు. కాటన్ దొర దుమ్ముగూడెం వద్ద కట్టిన చిన్నది తప్ప ఎక్కడా ఏం లేదు. దుమ్ముగూడెంతో తెలంగాణకు ప్రయోజనం జరిగింది లేదు.

## దీదీకి ధైర్యం లేదు

మొదటిపేజీ తరువాయి

సందేశ్‌ఖాలీ తరహా ఘటనలు చోటుచేసుకోకుండా ఉండాలంటే.. మోదీ మళ్లీ ప్రధానిగా రావాలి. గత ఎన్నికల్లో 18 సీట్లు ఇచ్చారు.. ప్రతిగా మోదీ రామమందిరం తీసుకువచ్చారు. ఈసారి 35 సీట్లు ఇస్తే.. చొరబాట్లను ఆపేస్తారు. తన ఓటు బ్యాంక్‌పై దృష్టిపెట్టిన మమతాబెనర్జీ.. సందేశ్‌ఖాలీలో మహిళల్ని వేధించినా పట్టించుకోలేదు. కానీ హైకోర్టు జోక్యంతో ఇప్పుడు నిందితుడు జైల్లో ఉన్నాడు. భాజపాకు ఓటు వేయండి. అప్పుడు దీదీ గుండాలు తలకిందులుగా వేలాడతారు'' అని అమిత్ షా అన్నారు. ఈసారి తమ లక్ష్యం 35 లోక్‌సభ స్థానాలు సాధించడమని వెల్లడించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లను రాష్ట్రానికి ఇచ్చిందని తెలిపారు. కానీ టీఎంసీ నేతలు మాత్రం అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ''10 సంవత్సరాల క్రితం టీఎంసీ నేతలు చిన్నపాటి ఇళ్లల్లో ఉండేవారు. సైకిల్ మీద తిరిగేవారు. కానీ ఇప్పుడు నాలుగు అంతస్తుల భవనాల్లో నివసిస్తూ.. కార్లలో చక్కర్లు కొడుతున్నారు. అందంతా ప్రజల సొమ్మే'' అంటూ విమర్శలు చేశారు. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల్లో ప్రకటన వస్తుందనగా మార్చి నెలలో మోదీ సర్కార్ సీఏఏ అమలుకు నోటిఫికేషన్ ఇచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మన దేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా దానిని జారీ చేసిన సంగతి తెలిసిందే. సీఏఏ చట్టం2019లోనే పార్లమెంటు ఆమోదం పొందినా.. రాష్ట్రపతి సమ్మతి కూడా లభించినా.. విపక్షాల ఆందోళనలు, దేశవ్యాప్తంగా నిరసనల కారణంగా చట్టం అమలులో జాప్యం చోటుచేసుకుంది. ఇదిలాఉంటే.. విపక్ష కూటమి 'ఇండియా' కేంద్రంలో అధికారంలోకి వస్తే.. సీఏఏను రద్దు చేస్తామని మమత ఇదివరకే హామీ ఇచ్చారు. తమ పార్టీ అన్ని మతాలను ప్రేమిస్తుందని, మత ప్రాతిపదికన విభజనను మాత్రం తాము కోరుకోవడం లేదన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా హనుమాన్ శోభాయాత్రలు

మొదటిపేజీ తరువాయి

హనుమాన్ శోభాయాత్రలో యువతతో పాటు చిన్నపిల్లలు సైతం ఉత్సాహంగా పాల్గొని కనుల పండువగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లో శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తుల కోలాహలం మధ్య యాత్ర కొనసాగింది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు.కాషాయ జెండాలు చేతబూని యువత ఉత్సాహంగా ముందుకు కదిలారు. కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయం నుంచి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయ యాత్ర పేరుతో బైక్ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీ ప్రారంభించారు. ఈ యాత్రలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్తో పాటు వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ సభ్యులు, హిందూ వాహినీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తాడ్‌బండ్ వరకు సాగిన శోభాయాత్రలో అడుగుగడుగునా జై హనుమాన్ నామస్మరణ మారుమోగింది.

## బీఆర్ఎస్ హయాంలో పాలమూరుకు అన్యాయం



మొదటిపేజీ తరువాయి

ఎస్సీ వర్గీకరణకు కేసీఆర్ వ్యతిరేకంగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీ పూర్తికాలం అధికారంలో ఉంటుంది. పాలమూరులోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. బంగారు నేలగా మారుస్తాం. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేయకపోతే రాజీనామా చేస్తారా? అని హరీశ్‌రావు అంటున్నారు. జోగులాంబ సాక్షిగా మాట ఇస్తున్నా.. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా. నేను రుణమాఫీ పూర్తి చేస్తే... కేసీఆర్, హరీశ్‌రావు భారాసను రద్దు చేస్తారా?'' అని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఐదింటిని 100 రోజుల్లోనే అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కేసీఆర్ మాత్రం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. ఆయన చేసిన రైతు రుణమాఫీ బ్యాంకుల వడ్డీకే సరిపోలేదని విమర్శించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో పార్టీ కార్యకర్తలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్ బిడ్డకు కాంగ్రెస్ సీఎం, పీసీసీ పదవిని ఇచ్చిందన్నారు.

''కేసీఆర్ చేసిన అప్పులకు మేం రూ.24వేల కోట్లు వడ్డీ కట్టాం. రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని నేను హామీ ఇచ్చా. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేస్తా. నేను రుణమాఫీ చేసిన వెంటనే కేసీఆర్ భారాసను రద్దు చేస్తారా?ఏ రైతూ అధైర్య పడాల్సిన అవసరం లేదు. రైతులను బ్యాంకులు ఇబ్బంది పెట్టొద్దు. రుణమాఫీ చేసే బాధ్యత నాది. కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలి. భాజపా నేతలు దేవుడిని రోడ్లపైకి తెస్తున్నారు. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలి. మోదీ ఏ హామీని నెరవేర్చలేదు'' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

## 10-12 ఎంపీ సీట్లు ఇవ్వండి

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్2 సీక్వెల్ నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పంద్రాగస్టు లోగా రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసానికి యత్నిస్తుందని ఆయన తెలిపారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలకు గానూ 12 స్థానాల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకు 220 సీట్లు, యూపీఏ 150 సీట్లు దాటే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి 12 సీట్లు కట్టబెడితే.. అటు ఎన్డీఏ, ఇటు యూపీఏ ఇద్దరూ కేసీఆర్ వద్దకు వచ్చి దండం పెడుతారు. తెలంగాణకు ఏం కావాలంటే అది చేస్తాం.. మాకు మద్దతివ్వండి అనే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఈ ఎన్నికల్లో గులాబీ శ్రేణులు గట్టిగా పోరాడి మెజార్టీ స్థానాల్లో గెలిచే ప్రయత్నం చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

### పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు..

బీఆర్ఎస్ ప్రభుత్వంలో రంజిత్ రెడ్డి ఎంపీగా, పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా పదవులు అనుభవించిన వారు తల్లి లాంటి పార్టీకి మోసం చేశారు. ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అధికారం పోగానే పార్టీ నుంచి పిరికిపందల్లా జారుకున్నారు. 93 కులాలను ఐక్యం చేసిన బాహుబలి కాసాని జ్ఞానేశ్వర్. ఒక బలమైన నాయకుడు బలహీన వర్గాలకు గొంతుకై నిలబడ్డాడు. అలాంటి కాసానిని గెలిపించాలి. బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపించాలన్నారు కేటీఆర్.

### మళ్లీ మోసపోదామా..?

అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తు చేయాలి. రుణమాఫీ, రైతుబంధు వంటి అంశాలను గుర్తు చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసం పార్ట్1 నడిచింది.. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం పార్ట్2 సీక్వెల్ నడుస్తోంది. రైతు రుణమాఫీ పంద్రాగస్టు లోపు చేస్తామంటున్నారు. మళ్లీ మోసపోదామా..? ఒకసారి మోసపోయింది చాలదా..? ఒక్కసారి మోసపోతే మోసం చేసినోనిది తప్పు అయితది. రెండోసారి మోసపోతే ఎవడైతే నమ్మిండో వారిది తప్పు అయితదని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రఘురాంరెడ్డి రామసాయం

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రిపీట్ చేయాలని చూస్తోంది. ఈ నేపథ్యంలోనే మూడు మినహా అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా.. ఇందులో ఖమ్మం స్థానం హాట్ టాఫిక్. ఈ సీటు విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం సీటు విషయంలో చాలా పట్టుదలతో ఉన్నారు.

అయితే తుమ్మల కుమారుడు యుగంధర్ దాదాపు రేసు నుంచి తప్పుకోగా.. ప్రస్తుతం ఈ సీటు విషయంలో భట్టి వర్సెస్ పొంగులేటి అన్నట్లుగా మారింది. తన సోదరుడు ప్రసాద్ రెడ్డికి సీటు కావాలని పొంగులేటి పట్టుబడుతుండగా.. తన భార్య నందినికి టికెట్ ఇవ్వాలని అదీ కుదరకపోతే.. రాయల నాగేశ్వరరావుకు టికెట్ ఇవ్వాలని భట్టి విక్రమార్క కోరుతున్నారు. దీంతో ఈ పంచాయతీ కర్ణాటకకు చేరింది. కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డీకే శివకుమార్ భట్టి, పొంగులేటి చర్చలు జరిపారు. సీటు విషయమై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని డీకే వారికి వెల్లడించారు.

ఇదిలా ఉండగానే.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు రామసహాయం రఘురాం రెడ్డి తరపును కాంగ్రెస్ అభ్యర్థిగా ఇవాళ నామినేషన్ దాఖలైంది. అధిష్టానం ప్రకటించకుండానే కాంగ్రెస్ అభ్యర్థిగా రఘురాం రెడ్డి తరపున రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన అనుచరులు నిరంజన్ రెడ్డి, బొర్రా రాజశేఖర్, నూకల నరేష్ రెడ్డి, రామ్మూర్తి నాయక్, తదితరులు దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ సీఎం భట్టికి చెక్ పెట్టేందుకు మంత్రి పొంగులేటి మైండ్ గేమ్ పాలిటిక్స్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన తమ్ముడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇవ్వకుంటే వియ్యంకుడు రఘురాం రెడ్డికి టికెట్ ఇప్పించేందుకే నామినేషన్ వేయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నామినేషన్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.

## కేజ్రీవాల్, కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో ఇద్దరికీ మరో 14 రోజుల పాటు కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మే 7న ఈ నేతలిద్దరినీ కోర్టు ఎదుట హాజరుపరచాలని న్యాయమూర్తి ఆదేశించారు. 202122 నాటి ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు జరిగాయంటూ గత నెలలో ఈడీ అధికారులు కవిత, కేజ్రీవాల్‌ను వేర్వేరు తేదీల్లో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కస్టడీ ముగిసిన తర్వాత వీరిద్దరూ తిహాడ్ జైలులోనే ఉంటున్నారు. మరోవైపు, ఇటీవల సీబీఐ కవితను తన కస్టడీకి తీసుకొని విచారించిన విషయం తెలిసిందే.

### సూర్యాస్తమయం లోపే కవితను అరెస్టు చేశాం..ఈడీ వాదనలు

ఇదిలాఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పైనా ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈడీ తరఫున జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని వాదించారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని, సెక్షన్ 19కి అనుగుణంగా జరిగినట్లు ఈడీ తరఫు న్యాయవాది వివరించారు. ''కవితను అరెస్టు చేయవద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వలేదు. 2023 సెప్టెంబర్ 26న ఈడీ తదుపరి 10 రోజులు సమన్లు ఇవ్వబోమని అండర్ టేకింగ్ ఇచ్చింది. మార్చి 15న సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్టు చేశాం. తనపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ వేశారు. సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను మార్చి 19న ఆమె ఉపసంహరించుకున్నారు. కవితకు వ్యతిరేకంగా శరత్‌చంద్రారెడ్డి, బుచ్చిబాబు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాఘవ వాంగ్మూలాలు ఇచ్చారు. కవితను సూర్యాస్తమయం లోపే అదుపులోకి తీసుకున్నాం. కవిత అరెస్టు సాయంత్రం 5.20గంటలకు జరిగింది. కవిత అరెస్టు రోజు హైదరాబాద్‌లో సూర్యాస్తమయం సాయంత్రం 6.26గంటలకు అయ్యింది. ఇండోస్పిరిట్స్ కంపెనీలో కవిత బినామీగా అరుణ్ పిళ్లై ఉన్నారు. అరెస్టుకు గల కారణాలు చెప్పి కవిత సంతకం తీసుకున్నాం. అరెస్టు చేసిన 24గంటల్లో కోర్టులో హాజరుపరిచాం. సౌత్‌గ్రూప్‌లోని ఇతర వ్యక్తులకు ప్రేమ్ మండూరి బినామీగా ఉన్నారు'' అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై సుదీర్ఘ వాదనలు వినిపించేందుకు అవకాశం ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. దీంతో తదుపరి విచారణను కోర్టు బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేసింది. ఈడీ వాదనలు పూర్తయిన తర్వాత కవిత తరఫు న్యాయవాదులు కౌంటర్ వాదనలు వినిపించనున్నారు.

## రైతు రాజ్యమంటే... రైతు నోట్లో మట్టికొట్టడమేనా

బోయినపల్లి వినోద్ కుమార్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

కాంగ్రెస్ పార్టీ పాలనపై కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఫైర్ అయ్యారు. మార్పు తెస్తాం.. అందరిని ఉద్ధరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల బోనస్ ఇస్తామన్నారు. బోనస్ పైసలు దేవుడెరుగు ఉన్న ధాన్యమే కొంటలేరని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులు అందుబాటులో లేవని, ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ల మీద ఒట్లు వేస్తున్నారని విమర్శించారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు, జెడ్పీటీసీ శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## సాగర్ కుడి కాల్వ నుంచి నీరు తీసుకోవడం ఆపండి

### ఏపీ నీటి పారుదల శాఖకు కేఆర్ఎంబీ లేఖ

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

నాగార్జున సాగర్ కుడి కాల్వ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు తెలిపింది. ఈ మేరకు ఏపీ నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు కేఆర్ఎంబీ సభ్యుడు ఆర్.ఎన్.శకువా లేఖ రాశారు. ఈ 12వ తేదీన జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్కు ఐదున్నర టీఎంసీల నీరు కేటాయించినట్లు కేఆర్ఎంబీ లేఖలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఈ నెల 12 నుంచి ఇవాళ ఉదయం వరకు 5.501 టీఎంసీల నీరు తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. కేటాయించిన మేరకు నీటిని వినియోగించుకున్నందున, సాగర్ కుడి కాల్వ నుంచి నీరు తీసుకోవడం ఆపాలని, గేట్లను మూసి వేయాలని కృష్ణా బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలిపింది. మరోవైపు నాగార్జునసాగర్ టెయిల్ పాండ్లోని నీటి వినియోగానికి సంబంధించి వచ్చిన ఫిర్యాదుపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభిప్రాయాన్ని కోరింది. ఈ మేరకు ఏపీ ఈఎన్సీకి కేఆర్ఎంబీ లేఖ రాసింది. సాగర్ టెయిల్ పాండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నాలుగు టీఎంసీల నీటిని వాడుకుందని బోర్డుకు తెలంగాణ ఫిర్యాదు చేసింది. బోర్డు అనుమతి లేకుండా ఏపీ నీటిని తీసుకొందన్న తెలంగాణ, ఈ నెల 12వ తేదీన జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ టెయిల్ పాండ్ గురించి ఎలాంటి చర్చ జరగలేదని తెలిపింది. ఏపీ ఏకపక్ష చర్యతో విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలువరించాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డును తెలంగాణ కోరింది. తెలంగాణ ఫిర్యాదుపై కేఆర్ఎంబీ ఏపీ అభిప్రాయాన్ని కోరింది.

**ఇటీవల ఉత్తర్వులు**

**ఈ నెల 12వ తేదీన జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశం నిర్ణయాల ఆధారంగా బోర్డు ఈ నెల 18న ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు నాగార్జునసాగర్లోని 500 అడుగులపై ఉన్న 14 టీఎంసీల నీటిని రెండు తెలుగు రాష్ట్రాలకు కేటాయించింది. అందులో ఆంధ్రప్రదేశ్కు ఐదున్నర టీఎంసీలు కేటాయించగా, మిగిలిన నీరు హైదరాబాద్తో పాటు ఇతర జిల్లాల తాగునీటి అవసరాల కోసం వినియోగానికి అనుమతిచ్చింది.**

## కెసిఆర్ శకం ముగిసింది

నల్లగొండ, విశాలభారతి:

మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు శకం ముగిసిందని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బుదవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ వేస్తున్నారు. నామినేషన్ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.13,14 పార్లమెంట్ సీట్లు గెలబోతున్నామని కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తదని రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని అన్నారు.రెండు దఫాలు అధికారంలో ఉండి అభివృద్ధిని మరిచి అవినీతిని పెంచి పోషించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ శకం ముగిసిందని నల్లగొండ జిల్లాను దత్తత తీసుకుంటానని చెప్పిన కేసీఆర్ నాశనం చేశారని విమర్శించారు. పదేళ్లు పరిపాలించి అభివృద్ధి చేయకుండా ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని బస్సు యాత్ర చేపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఏపి సిఎం జగన్ తో లాలూచీపడి నీటి పంపకాల లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారని బస్సు యాత్ర ఎందుకు చేయాలనుకుంటున్నారో బిఆర్ఎస్ పార్టీ వాళ్లకే తెలియదని బిజెపికి మద్దతు తెలిపేందుకే బిఆర్ఎస్ పార్టీ బలహీన అభ్యర్థులను నల్లగొండ భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో నిలబెట్టిందన్నారు. రైతులను నట్టేట ముంచి మిర్యాలగూడకు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని అన్నారు. ముందు మెదక్ ఎంపీ స్థానాన్ని గెలుచుకొని చూపించాలని, నేను పిలిస్తే 25 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల గురించి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిజమే చెప్పారని, ముఖ్యంగా జగదీశ్ రెడ్డి గురించి వాస్తవాలు మాట్లాడాడని ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బస్ యాత్ర కాదు మోకాళ్ళ యాత్ర చేసిన నల్లగొండ, భువనగిరిలో డిపాజిట్ కూడా రాదని జోస్యం చెప్పారు.మతాల మధ్య చిచ్చుపెట్టి భాజపా రాజకీయాలు చేస్తోందని బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలంగాణలో అంత పెద్దగా బిజెపి ప్రభావం ఏమీ లేదని అన్నారు.



# పెట్టుబడుదారుల కోసమే పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం

- **బిజెపిని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు**
- **సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**

**పటాన్ చెరు,విశాలభారతి:** పెట్టుబడిదారుల కోసమే మోడీ ప్రభుత్వం పని చేస్తుందని, రాజ్యాంగ విలువలు మరచి పాలన సాగిస్తున్న బీజేపీని ఇంటికి సాగనం పాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పాం డురంగారెడ్డి అధ్యక్షతన, సీఐటీయూ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలు, కార్మిక వర్గ పాత్ర అనే అంశం పై జరిగిన సెమినార్ లో సిఐటియు రాష్ట్ర అధ్యక్షు లు చుక్క రాములు పాల్గొని మాట్లాడారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారుల కోసమే పని చేస్తున్నట్లు ఆరోపించారు. కార్మిక చట్టాలను సవరించిన బీజేపీని ఓడిస్తేనే కార్మికులకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పదేళ్లపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్ర జలకు వరగపెట్టిందేమి లేదని, పైగా పరిస్థితులను మరింత దిగజార్చిందని రాములు ధ్వజమెత్తారు. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేక తను దారిమళ్లించడా నికి అయోధ్యలో రామమందిరం పేరుతో మత రాజకీ యాలు చేస్తోందన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులను పట్టించుకోని బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. కార్మికుల ను ఏమాత్రం పట్టించుకోలేదని అనేక పరిశ్రమలు మూతపడి వేలాది ఉద్యోగాలు పోయి రోడ్డున పడ్డారని అన్నారు. దేశ సంపాదన మొత్తం పెట్టుబడుదారుల కు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్, కోశాధికారి కే. రాజయ్య, నాయకులు వాజీద్ అలీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నా గేశ్వరరావు,వి ఎస్ రాజు, అనంత రావు, పద్మారావు, సంతోష్,తిరుపతి, లఖాన్, గంగాధర్, వెంకట్ రామ్ రెడ్డి, విష్ణు, రమణారెడ్డి, మూర్తి, బివిఆర్ కె రాజు తది తరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ యువత పార్టీ విజయానికి కృషి చేయాలి

- **యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి**
- **నీలం మధుకు మద్దతుగా యువజన కాంగ్రెస్ సమావేశం**

**పటాన్ చెరు,విశాలభారతి:** యువ నేతలంతా సైనికు ల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పని చేసినట్టు యూత్ కాంగ్రెస్ ఈ పార్లమెంట్ ఎన్నికలలో మరింతగా శ్రమించి అభ్యర్థుల గెలుపులో భాగస్వా ములు కావాలని పేర్కొన్నారు. చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీసులో మెదక్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ సన్నాహక సమావేశం మంగళవారం నిర్వ హించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి సురభి, ఎంపీ అభ్యర్థి నీలం మధు, తూర్పు జయరెడ్డి, దుబ్బాక ఆకాంక్ష, పటాన్ చెరు నరేష్ యాదవ్, నర్సా పూర్, గజ్వేల్, మెదక్, సిద్దిపేట యూత్ కాంగ్రెస్ ప్రెసి డెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురభి మా ట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికా రంలోకి రావడంతో ఎన్ఎస్ యుఐ, తోపాటు యూత్ కాంగ్రెస్ లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో పనిచేయాల న్నారు. యువనేతలంతా శ్రమిస్తే మెదక్ కాంగ్రెస్ అభ్య ర్థి నీలం మధు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని సురభి ధీమా వ్యక్తం చేశారు.

**ఎంపీగా గెలిపిస్తే.. యువతకు ఉపాధి కల్పిస్తా**
**- ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**

పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపిస్తే స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం తాను రాష్ట్రీయ, దేశీయ కంపెనీలతో మాట్లాడి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని తెలిపారు. అలాగే పార్లమెంటు పరి ధిలోని గ్రామాలలో ఫిర్యాదుల బాక్స్లను ఏర్పాటు చేసి, తద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్బన్ రూరల్ ప్రాంతాల్లోని రైతులకు న్యాయం జరిగేలా కన్వెన్షన్ జోన్ నుండి ఆర్ వన్ జోన్ కి మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకోసం దీనిపై ప్రత్యేకంగా సీఎం దృష్టికి తీసుకెళ్లి, దాని అమలుకు చొరవ తీసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యంగా యూత్ కొత్త ఓటర్లను ఈ ఎన్నికలలో చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ గ్రామానికి కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను యూత్ కాంగ్రెస్ తీసుకెళ్లేనా చూడాలన్నారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ పరిధిలోని మండలాల యూత్ ప్రెసిడెంట్లు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని కాపాడండి సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి

**విశాలభారతి,కీసర** : కీసర మండల పరిషత్ కార్యా లయంలో మంగళవారం మల్లరాపు ఇందిరా లక్ష్మి నారాయణ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వ హించడం జరిగింది.మండలంలోని వివిధ శాఖల అధికారులు సర్వ సభ్య సమావేశానికి హాజరయ్యారు. సర్వ సభ్య సమావేశంలో ఎంపిపి అనుమతితో కీసర గ్రామంలో సర్వే నెంబరు 315 లో ప్రభుత్వ భూమి ఉంది.అయితే అట్టి భూమిని సర్వే చేసి హద్దు రాళ్ళు ఏర్పాటు చేయాలని సహకారం సంఘం చైర్మన్ ప్రభా కర్ రెడ్డి సభ దృష్టికి తీసుకొచ్చారు.ఈ సంధర్భంగా ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కీసర ఆర్డీఓ కార్యాలయానికి కుతే వేటు దూరంలో ఉన్న ప్రభు త్వ భూమి కబ్జా అవుతుంటే కనీసం పట్టించుకోని రెవెన్యూ అధికారులు అని అన్నారు.మండలంలో ఎక్కడో మూలన ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంది అంటే అధికారులకు తెలియదు అంటే సబబు.కానీ మెయిన్ రోడ్డుకు అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తుంటే ఎలా చూస్తూ ఊరుకుంటారు అని రెవెన్యూ అధికారులు ప్రశ్నించారు.ఇప్పటికైనా అట్టి ప్రభుత్వ భూమినీ సర్వే చేసి హద్దురాళ్ళు పథలని అన్నారు.కీసర తహశీల్దార్ అశోక్ కుమార్ వివరణ కోరగా అట్టి సర్వే నెంబర్ ను గతంలో ఉన్న తహశీల్దార్ సర్వే చేయడం జరిగింది.అయిన మళ్ళీ సర్వే చేసి బోర్డు కూడా ఏర్పాటు చేస్తాము అని అన్నారు.ప్రభుత్వ భూమిలో ఎంక్రోచ మెంట అయి చెట్లు పెట్టిన విషయం తెలియగానే మ సిబ్బం దితో అట్టి చెట్లను తీసివేయడం కూడా జరిగింది అని అన్నారు.

# నేటి నుంచి ఓయూ 107వ, వార్షికోత్సవాలు

- **ఉదయం 2కె వాక్,**
- **25న, ఓపెన్ డే,**
- **26న, వ్యవస్థాప దినోత్సవ లెక్చర్..**



**సికింద్రాబాద్ , విశాలభారతి:** ఉస్మానియా తక్ష్ 2024 లో భాగంగా నేటి ఉదయం 2 కిలోమీటర్ల నడక వాకథాన్ తో ప్రారంభం కానుంది. ఉస్మానియా అభివృద్ధి కోసం కలిసి నడిచేందుకు కనెక్ట్ టు రి కనెక్ట్ థీమ్ తో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వి శ్వవిద్యాలయ అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. నేటి ఉదయం ఏడు గంటలకు ఇంజనీరింగ్ కళాశాల నుంచి 2కె నడక ప్రారంభమై ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఇటీవలే నిర్మించిన సెంటినరీ పైలాన్ వరకు సాగనుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు పాల్గొంటారు. ఈ నెల 25వ తేదీన క్యాంపస్, కాన్స్టిట్యూటెంట్ కళాశాలల్లో ఓపెన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఆయా కళాశా లల్లో జరుగుతున్న కార్యక్రమాలు, పరిశోధనలను ఈ కార్యక్రమం ద్వారా సందర్శకులు, సాధారణ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తారు. యూనివర్శిటీతో సమాజాన్ని కలిపే ఉద్దేశంతో అక డమిక్ వాతావరణాన్ని ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. వార్షికోత్సవాల మూడో రోజు ఘనంగా ముగింపు ఉత్సవాలు జరగను న్నారు. ఈ నెల 26న, ఉదయం పదిన్నర గంటలకు ఠాగూర్ ఆడిటోరియంలో ఉస్మానియా విశ్వవిద్యా లయ వ్యవస్థాపక దినోత్సవం జరగనుంది. ఈ కార్య క్రమానికి నీతి ఆయోగ్ గౌరవ సభ్యుడు డాక్టర్ విజయ్ కుమార్ సారస్వత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్య ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఓయూ పూర్వ విద్యార్థి, అమెరికాలోని ఇమాజియా కార్పొరేషన్ వ్యవస్థాపకులు, ముఖ్య కా ర్యనిర్వహణాధికారి శ్రీమతి వీణా గుండవల్లి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఠాగూర్ ఆడిటోరియంలో సాంస్కృతి కా ర్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థుల ఉర్రూ తలూగించే ఆట పాటల కార్యక్రమానికి ప్రముఖ కవి, గీత రచయిత జయరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొంటా రు. ఈ కార్యక్రమంతో ఉస్మానియా విశ్వవిద్యాలయ 107వ వార్షికోత్సవం ముగుస్తుంది. ఈ మూడు రోజుల ఉత్సవాలను విజయవంతం చేయాలని ని ర్వాహకులు పిలుపునిచ్చారు.

## గాలి దుమారానికి కుప్పకూలిన

# ఓడేడు వంతెన

- **గ్రామాల మధ్య రాకపోకలకు తొమ్మిదేళ్ల క్రితం వంతెన**
- **నిర్మాణం నాణ్యత లోపం ఉన్నట్లుంది**
- **ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో;**

పెద్దపల్లిభూపాలపల్లి జిల్లాల మధ్య గాలి దుమారానికి కుప్పకూలిన ఓడేడు వంతెన నాణ్యతపై విచారణ చే పట్టాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకు మట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామాల మధ్య రాకపోకల కోసం మానేరువాగుపై తొమ్మిదేళ్ల క్రితం నిర్మాణం చే పట్టారు.ఆగస్టు 2016లో అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. ఈ వంతెన నిర్మాణం పూర్తి అయితే ఇరుగు పొరుగు జిల్లాల మధ్య దూరం తగ్గుతుందని చేపట్టా రు. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనకు సంబంధించి మూడు పిల్లర్లపైన అమర్చిన గట్కర్స్ సోమవారం రాత్రి కూలిపోయాయి. 2016 ఆగస్టు నెలలో రూ.49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులను మొదట్లో ప్రారంభిం చారు. దాదాపు 23 పిల్లర్లు నిర్మించారు.నిధుల లేమి, ఇతరత్రా కారణాలతో ఇద్దరు గుత్తేదారులు పనులు నిలిపివేశారు. నిర్మాణం పూర్తికాక ముందే నేలకొరిగిం దంటే, నాణ్యత లోపం ఉన్నట్లేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మేడిగడ్డలో ఏం జరగక ముందే రాజకీయం చేస్తున్నారని ఎదురు దాడికి దిగిన నాయకులు, దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఈ ఓడేడు బ్రిడ్జి నాణ్యతతో పాటు కంభంపల్లి వంతెన నాణ్యత కూడా పరిశీలించాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ ప్రభు త్వ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించిన వంతెన నిర్మాణం కూలడంతో, నాటి నిర్మాణం ఏ విధంగా ఉందో మరోసారి రుజువు అయిందని తెలు స్తోందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మహా ముత్తారం మండలంలో పెద్దపల్లి లోక్సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఆయన, బీఆర్ఎస్పై తీవ్రంగా విరుచుకు పడ్డారు.

**కాళేశ్వరం ప్రాజెక్టుపై నాణ్యత, నిర్లక్ష్యం**

ఇష్టారాజ్యంగా గుత్తేదార్లకు, బీఆర్ఎస్ అప్పటి ప్రజా ప్రతినిధులకు మేలు చేయాలని ఉద్దేశంతో నిర్మాణం చేసినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గం పరిధి ఓడేడులో హైలెవల్ వంతెన నిర్మాణం పూర్తి చేయకుండా గుత్తేదార్ల నిర్లక్ష్యం, నాణ్యతా లోపంతో వంతెన కూలిపోయినట్లు తెలిపారు. దీనిపై అప్పటి ప్రభుత్వ ప్రతినిధులను ప్రశ్నిస్తున్నామనన్నారు. ఈ ఘటనపై కచ్చితంగా పూర్తిస్థాయిలో విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేశారా? తదతర అంశాలపై విచారణ చేస్తామన్నారు. ఒకవేళ రాకపోకలు సాగే సమయంలో కూలితే పెను ప్రమాదం సంభవించేదని తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులకు శ్రీకారం

- **విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి**
- **గ్రామాన్ని దత్తత తీసుకున్న జాన్సన్ కంట్రోల్స్ యునైటెడ్ వే ఆఫ్ హైదరబాద్ సంస్థ**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** యాచారం మండలం లోని చింతపట్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు జాన్సన్ కంట్రోల్స్ యునైటెడ్ వే ఆఫ్ హైదరబాద్ సంస్థ ప్రతినిధులు పాఠశాల అభి వృద్ధికి తమ వంతుగా కృషి చేస్తూన్నారు. పాఠశాలతో పాటుగా గ్రామాన్ని కూడా దత్తత తీసుకొని గ్రామ అభి వృద్ధి పనులును నిర్వహిస్తున్నారు. జాన్సన్ కంట్రోల్స్ సీనియర్ మేనేజర్ రాజ్ కుమార్ , జాన్సన్ కంట్రోల్స్ మేనేజర్ వెంకట్ సుబ్బరాజు మాట్లాడుతూ చింతపట్ల గ్రామం లో 14 ఇంకుడు గుంతలు తీశారని , ప్రభుత్వ పాఠశాల లో భవనం పై కప్పు మరమత్తులు, గోడలు , విధ్యార్థులకు నూతన హ్యాండ్ వాష్ స్టేషన్ , అన్నీ తరగతులు, ల్యాబ్స్, అఫీస్ రూం లలో కరెంట్ వర్క్, పాఠశాల భవనానికి రంగులు, తరగతుల డొర్లు, కిటికీలు రిపేర్లు, వంట గది మరమత్తులు, ప్రహరి గోడ పై ఫెన్సింగ్ ఏర్పాటు,పాఠశాల లో రంగు రంగుల బొమ్మలు , అంగన్వాడిలో కరెంట్ వర్క్ , ఫ్యాన్ ల ఫిట్టింగ్ చేయించడం జరిగిందన్నారు. పాఠశాలను బాగుపర్చడం ద్వారా పేద విధ్యార్థులను ప్రోత్సహిం చడమే అన్నారు. తమ కంపెనీ ద్వారా రాబోయే రెండు సంవత్సరాలు గ్రామ అభివృద్ది, పాఠశాల అభి వృద్ధి మౌళిక వసతుల కల్పనకు తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శోభాదేవి , ప్రైమరీ ప్రిన్సిపాల్ సాల్మన్ రాజు , మన ఊరు మన బడి వ్యవస్థాపకులు మహ్మద్ సాబేర్ తది తరులు పాల్గొన్నారు...

# నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం

## ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం. ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా కంచర్ల కృష్ణా రెడ్డి నామినే షన్ వేసిన అనంతరం అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. పూటకో మాట మార్చే పార్టీ కాంగ్రెస్ అని ప్రజలకు అర్థం అయింది. రుణమాఫీ పై మాట మార్చారు. ఆ పార్టీ అన్నదాత లను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ బూతులు తిడుతూ.. అబద్ధాలు ఆడుతూ..కాలం వెళ్లబుచ్చుతున్నారని విమర్శిం చారు. ఇక్కడున్నా ఓ జిల్లా మంత్రి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతానని అన్నాడు. వాళ్లనే చెప్పుతో కొట్టేందుకు రైతులు రెడీగా ఉన్నారని హెచ్చరించారు. సాగు, తాగుకు నీళ్లు ఇవ్వలేని దద్దమ్మలు ఈ మంత్రులు అని మండిపడ్డారు. కేసీఆర్‌కు మాత్రమే ఓటు అడిగే హక్కు ఉంది. పదవుల కోసం నోరు ముసుకున్న నాయకులు కాంగ్రెస్ వాళ్లు. కాంగ్రెస్ వాళ్లను తన్ని తరిమేసేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సాగర్ నీళ్లను దోచుకు పోతుంటే మంత్రులు టైంపాస్ చేస్తు న్నారని విమర్శించారు. సాగర్ డ్యామ్ మీదకు పోయే దమ్ము వీళ్లకు లేదు. రేపు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వచ్చి వీటి అన్నిటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామ రక్ష అని స్పష్టం చేశారు.

# సరైన నాయకుడు లేక బలహీనమవుతున్న నాయకత్వం

- **సామాన్యుడికి దరిచేరని నరేంద్ర మోడీ పథకాలు**
- **గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఎవరో కూడా తెలియని ప్రజలు**



**మణుగూరు, విశాలభారతి :**

రాష్ట్రంలో బిజెపి పరిస్థితి ఎలా ఉన్నా భద్రాద్రి కొ త్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో సరైన నాయకత్వం లేక ఈ పార్టీ ఇక కనుమరుగవుతుం దని, బిజెపి గ్రాఫ్ తగ్గుతుందని ప్రచారం జరుగు తోంది. పినపాక నియోజకవర్గంలో బిజెపి నాయ కత్వం వహిస్తున్న కొంతమంది నాయకులు ఎవరికి వారే నియంత పాలన కొనసాగిస్తూ కొత్త వారికి అవకాశం ఇవ్వకుండా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహారాలు నడుపుతున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల్లో బిజెపి పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి పినపాక నియోజకవర్గం ప్రజలకు అసలు ఆయన ఎవరో కూడా తెలియదు, ఆ అభ్యర్థికి కేవలం వందల సంఖ్యలోనే ఓట్లు పోలవటం ఆశ్చర్యానికి గురి చేసింది. జిల్లాలో కొంతమంది నాయకులు బిజెపి పార్టీలో నేను అది, నేను ఇది అని చెప్పుకునే యువకులు కూడా పార్టీకి బలాన్ని చేకూర్చలేకపోతున్నారు. పక్క రాష్ట్రమైన ఛత్తీస్గడ్ నుంచి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులను ప్రచారంలో భాగస్వామ్యం చేసుకున్న కూడా నియో జకవర్గ ప్రజల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. ఇలా జిల్లాలో ఈ పార్టీ చతికిల పడిందని, జిల్లాలో నియోజకవర్గంలో బిజెపి గ్రాఫ్ పూర్తిగా పడిపో యిందని, ఈ పార్టీ కనుమరుగైపోతుందని నియోజ కవర్గ ప్రజలు భావిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు కేవలం పేపర్ల ప్రకటనలకే పరిమి తమయ్యాయే తప్ప ఏ ఒక్క పేదోడికి దరిచేరలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంతంగా చేతి పని చేసుకునే వారి కోసం "విశ్వకర్మ" అనే పథకాన్ని ప్రవేశపెట్టారు.

# ముజీబ్‌కి తల్వార్ బహుమానం

## ప్రేమ ఆప్యాయతకు రుణపడి ఉంటా : ముజీబ్




**విశాలభారతి, హైదరాబాద్:**

టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్య వస్థాపకులు డాక్టర్. ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఉద్యోగుల కొరకు మరియు అటు ప్రజల కొరకు చే స్తున్న సేవలను గుర్తించి సిక్కు సామాజిక వర్గ పెద్దలు సోమవారం గృహకల్ప కార్యాలయంలో వారి కుల సంఘ "తల్వార్" ఉద్యోగుల సమక్షంలో బహుమతి గా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డా.ముజీబ్ మాట్లాడుతూ మీ ప్రేమ ఆప్యాయతకు సదా రుణపడి ఉంటానని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా సేవకై ముందుంటానని పేర్కొన్నారు. తాను చేస్తున్న కార్యక్రమాలకి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం,కు టుంబ సభ్యుల మద్దతు ఉంటుందని తెలిపారు.

## నాగర్ కర్నూల్ ఎంపి స్థానానికి

# బర్రెలక్క నామినేషన్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గా నికి స్వతంత్ర అభ్యర్థిగా సోషల్ మీడియా సెన్సేషన్ బర్రెలక్క నామినేషన్ వేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి రాష్ట్ర ప్రజలనే కాకుండా ఇరు తెలుగు రాష్ట్రాల వారి దృష్టిని ఆకర్షించిన బర్రెలక్క, తాజాగా నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి బరిలో దిగుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ఒక సెట్టు నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్కు అందజేశారు.నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బర్రెలక్క మీడియాతో మాట్లాడారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా మంగళవా రం నామినేషన్ దాఖలు చేశానని ఆమె తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని ఓటర్లందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే, నిరుద్యోగుల కోసం పోరాటం చేస్తానని, వారి అభివృద్ధి కోసం అహర్నిష లు శ్రమిస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు తనను గెలి పించడం కోసం శ్రమించారని పార్లమెంటు ఎన్నికల్లో కూడా అలాగే తన గెలుపు కోసం ప్రోత్సహించాలని ఆమె కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


బుధవారం, 24.04.2023 హైదరాబాద్



# హనుమాన్ గుణాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం

**సూర్యాపేట, విశాలభారతి:** రామ భక్త హనుమాన్ గుణాలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ రామడుగు రాంబాబులు అన్నారు. హనుమ జయంతి సందర్భంగా మంగళ వారం రాత్రి శ్రీ భానుపురి శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో స్థానిక భగవద్గీత మందిరంలో ఏర్పాటు చేసిన సామూహిక హనుమాన్ చాలీసా పారాయణంలో వారు పాల్గొని మాట్లాడారు. హనుమంతుడి సేవ పరాయణత్వం, వినయ విధేయతలు, ధైర్య సాహసాలు, అంకిత భావం సమాజానికి ఎంతో ఆదర్శమన్నారు. మహిమాన్వితమైన ముక్తిదాయకమైన హనుమంతుడిని ధ్యానిస్తే మనసుకు ఎంతో ప్రశాంతత కలుగుతుందన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ భానుపురి శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి శ్రీనివాస భజన మండలి అధ్యక్షులు నాగవెల్లి దశరథ, రాగి భాస్కరాచారి, మొరిశెట్టి రామ్మూర్తి, రాగి శ్రీనివాసచారి, వీరయ్య, నాగవెల్లి ప్రభాకర్, కమటాల వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, సత్తిరెడ్డితో పాటు ఆధ్యాత్మికవేత్తలు, హనుమాన్ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంటోన్మెంటులో కారుకు కలిసి వచ్చిన మహిళ ఆత్మీయ సమ్మేళనం

**విశాలాభారతి,కంటోన్మెంట్.** కంటోన్మెంట్ నియోజకవరం లో గులాబీ నేతలు మహిళలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని మహిళలందరూ తరలివచ్చి దివంగత నేత సాయన్న కూతురు నివేదితకు మద్దతు తెలిపారు. ఉప ఎన్నికల్లో మహిళా ఓట్లే కీలకమని భావించిన కారు పార్టీ నేతలు మహిళా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 30 ఏళ్లు నియోజకవర్గ ప్రజల కోసం సేవలందించిన నాయకుడు సాయన్నను గుర్తుచేసుకొని మహిళలు ఆయన వారసురాలు నివేదితకు స్పష్టం చేశారు.



**నివేదిత గెలుపుతో సాయన్నకు అసలైన నివాలి మల్లా రెడ్డి,మాజీ మంత్రి.**

సాయన్న ఆత్మకు శాంతి చేకూరాలి అంటే నివేదిను గెలుపుంచాలని ఓటర్లకు మాజీ మంత్రి మల్లా రెడ్డి సూచించారు.75 ఏళ్ళ భారత దేశంలో కంటోన్మెంట్ కు స్వతంత్రం రాలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా 30 ఏళ్ళు సాయన్న ప్రజలకు సేవా చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో పూరి గుడిసెలు అలాగే ఉన్నాయని వివరించారు. తాడ్ బండ్,సిక్ విల్లెజి,ఎస్సీ బస్టీలు ముస్లీమ్ బస్టీలు అభివృద్ధికి నోచుకోలేదని వివరించారు.బీజేపీ,కాంగ్రెస్ హయాంలో ఎవరు కంటోన్మెంట్ ను పట్టించుకోలేదన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రములో కెసిఆర్ సీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని పథకాలు అమలు చేసి ప్రజలందరికి అందించారని గుర్తు చేశారు.మరో వైపు ఓటర్లకు దండం పెట్టి చెప్పారు నివేదితను గెలిపించాలనీ కోరారు.

**కాంగ్రెస్ అభ్యర్థి పై ద్వజం**

కాంగ్రెస్ అభ్యర్థి మూడు పార్టీలు మారాదని,ఏదో ఇస్తాంఅని చెప్పిన వారి మాటలు నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఊసరివెల్లిలా రంగులు మార్చే నేతకు ఓటు హక్కుతో సమాధానము చెప్పాలని కోరారు. పార్టీలు మరే నేత గెలిస్తే ప్రజలుమధ్య ఉంటారో లేదో తెలియదు.స్థానిక ప్రజలకు 30 ఏళ్లుగా సేవా చేసిన సాయన్న కూతురు గెలిపిస్తే మీ మధ్య ఉంది సేవా చేస్తుందని గుర్తు చేశారు.

**ఆడబిడ్డ,మన అందరి బిడ్డ. మర్రి రాజశేఖర్ రెడ్డి**

నివేదిత మన బిడ్డ,మీ బిడ్డగా ఓట్లు వేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజకు విజ్ఞప్తి చేశారు..ఆడ బిడ్డను ఆశీర్వదించాలి,కెసిఆర్ కు బహుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు.70 ఏళ్ళు ఎవడు ఎం చేయలేదని,కంటోన్మెంట్ లో కేంద్ర పాలన ఉంది వారు ఏనాడూ పట్టించుకోలేదని ఆరోపించారు.కాంగ్రెస్ లో 6 గ్యారంటీలు ఏవి..ప్రజలను మోసం చేశారని,ప్రజలు మోసపోయరాని పేర్కొన్నారు.కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది, కెసిఆర్ హయాంలో నీళ్లతో చెరువులు నిండాయి. కాని నేడు భూములు పర్రెలు కనిపిస్తున్నాయి.గోర్లు లేవు, బర్లు లేవు.4 వేలు లేవు. అందుకే ఈ ఉప ఎన్నికల్లో ఓటుతో కొట్టాలిని చూసించారు.

వెయ్యి గురుకుల పాఠశాల

కెసిఆర్ కిట్ లేదు,రైతు బీమా లేదని తెలిపారు

రాగిది లక్ష్మా రెడ్డి ఎంపీ అభ్యర్థి

లేచింది మహిళా లోకం అంటూ..

సాయన్న కూతురు గెలుపు ఖాయమని ఎంపీ అభ్యర్థి లక్ష్మా రెడ్డి జ్యోస్యం చెప్పారు.

కంటోన్మెంట్ అంటే చిన్న రోడ్లు

ట్రాఫిక్ సమస్యలు ఉన్నవి,

ఎంపీగా రేవంత్ ఏ ఒక్క రోజు పట్టించెకోలేదు రాలేదు, చూడలేదని ఏద్దేవా చేశారు. సమస్యలు కేంద్ర పరిధిలో ఉన్నవి, కేంద్రంను మాయ మాటలు చెప్పారు.6 గ్యారంటీలు ఉన్నారు.2500 ఇస్తామని చెప్పారు,ఇవ్వలేదు.500 రూపాయల గ్యాస్ ఇచ్చారా? కరెంటు 200యూనిట్ అన్నారు ఇచ్చారా? 10 ఏళ్ళు కెసిఆర్ హయాంలో కరెంటు పోలేదు.ట్యాంకర్ వస్తే నీళ్ల కోసం పరుగులు తీసారు.బీజేపీ కాంగ్రెస్ మాయ మాటలు చెబుతారని వారిని నమ్మొద్దని తెలిపారు.కెసిఆర్ పని చేస్తారు, సాయన్న అన్న తమ్ముడిగా పని చేశారు, ఆయన్ని ఎవ్వరు మరువరు. నివేదిత మీకు సేవా చేసేందుకు వచ్చింది గెలిపించండి.స్థానిక ప్రజలు తో ఉంటా,మీ అన్న తమ్ముడిల ఉంటా ఎంపీ గా గెలిపించాలని కోరారు.



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**చిట్యాల, విశాలభారతి:** మండల గుండ్రాంపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా డిసీఎస్ఓ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లింగ్ పంపించాలని సూచించారు. తూర్పాల పడుతున్న విధానాన్ని పరిశీలించారు.అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున తార్పాల్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.. రైతులు సెంటర్ వద్దకు రాగానే వారి యొక్క పేరు నమోదు చేసుకొని సీనియార్టీ ప్రకారంగా వడ్లు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసినట్టు ధాన్యాన్ని ప్రతిరోజు ట్యాగ్ చేసి మిల్లింగ్ కి పంపించాలని వారి యొక్క కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని సూచించారు. డిసిఎస్ఓ వెంట డిఎం నాగేశ్వరరావు, డిప్యూటీ ఎమ్మార్వో రాగ్య నాయక్, సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి తదితరులు ఉన్నారు.

# ఆటో టాక్టర్లకు సౌండ్ బాక్స్ సీజ్

- నేరేడుచర్ల స్థానిక ఎస్ఐ రవీంద్ర నాయక్ గారు

**నేరేడుచర్ల ,విశాలభారతి:** మండలంలో దాసారం ముకుందాపురం గ్రామాల నుంచి వచ్చే టాక్టర్లు ఆటోలు టేప్ రికార్డు సౌండ్స్ పెట్టుకొని అతివేగంగా నడుపుతున్న ట్రాక్టర్ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి న ఎస్సై రవీంద్ర నాయక్ టేప్ రికార్డు సౌండ్లను పెట్టుకుని వచ్చితే కేసులు పెట్టి ఫైన్ వేయడం జరుగుతుందని అన్నారు టాక్టర్లకు ఆటోలకు ఉన్న టేప్ రికార్డర్ సౌండ్ బాక్సులు పోలీస్ సిబ్బంది తొలగించరు మరలా ట్రాక్టర్లకు ఆటోలకు టేప్ రికార్డులు పెట్టి అతివేగంగా రోడ్డుమీద నడిపి ప్రమాదాలకు గురి అయితే శిక్షతోపాటు టాక్టర్ సీజ్ చేస్తామని ట్రక్టర్ డ్రైవర్లకు హెచ్చరించారు. ప్రమాదాల గురి అయితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు మండల పరిధిలోని కొన్ని గ్రామాలు పర్యటించారు.






# క్రీస్తూ ప్రేమను ప్రపంచం అంత పంచాలి

- పాస్టర్ అబ్రాహాము జాన్- కేరళ

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని శాంతినగర్ 5వ వార్డు సూర్యాపేట నందు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో తన నివాసంలో మంగళవారం ఘనంగా సువార్త ఫుల్ గాస్పల్ చర్చ్ సేవకుల ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు సువార్త చర్చ్ జనరల్ ప్రెసిడెంట్ పాస్టర్ అబ్రాహాము జాన్ ఫ్యామిలీ కేరళ,మరియు సువార్త చర్చ్ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సిహెచ్ శ్యామ్ ప్రసాద్ ఆలమురు,పాల్గొని క్రీస్తూ ప్రేమను ప్రపంచానికి పంచాలని అన్నారు. పాస్టర్ రెవ.తీగల జాన్సన్ నకిరేకల్ వారు తర్జుమా చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట నియోజకవర్గ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ.డా. జలగం జేమ్స్,చివ్వేంల అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్,రెవ. డా. పంది మార్క్ ,పాస్టర్ దారావత్ సంసన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టిని అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు

- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటరావు
- అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు హెచ్చరించారు. జిల్లాలో అక్రమంగా చెరువుల నుండి మట్టి తరలించడం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో మంగళవారం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ శాఖల సమన్వయంతో అక్రమ మట్టి తరలింపు అడ్డుకుంటామన్నారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఉపేక్షించేది లేదని, భాద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.






# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలి

- ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- డ్రైనేజీ కొలతలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించండి
- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా

**పినపాక, విశాలభారతి :** వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా ఎన్నికైన అన్ని పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. మంగళవారం పినపాక మండలంలో ఆమె పర్యటించారు. పాండురంగాపురం ,జానంపేట పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మంజూరైన పనులను మే నెలాఖరుకల్లా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జానంపేట గ్రామపంచాయతీ సాయి నగర్, సుందరయ్య నగర్ గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 23 గ్రామ పంచాయతీల పరిధిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం బయ్యారం క్రాస్ రోడ్ లో డ్రైనేజీ కొలతకు మించి నిర్మాణాలు చేపట్టారని ఫిర్యాదులు వస్తున్నాయని డ్రైనేజీ వరకు వెంటనే శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సూర్య నారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, పిఆర్ ఏఈ రేనాల్డ్ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని

**పినపాక, విశాలభారతి :** క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని తెలియజేశారు .మంగళవారం పినపాక మండల పరిధిలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు, తల్లిదండ్రులకు క్షయా వ్యాధిపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం నయం కాకపోయినా, చెమటలు పట్టడం, బరువు పెరగకపోవడం, బరువు తగ్గడం, ఆలసట, నీరసం, వ్యాధి నిరోధక శక్తీ తక్కువగా ఉండటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించి వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మొదటిలోనే గుర్తించడం వల్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి

**చిట్యాల విశాలభారతి:** మండలం చిన్నకాపర్తి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఉజ్వల భవిష్యత్తుతో చక్కగా రాణించాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు కొనసాగాలని దీవించారు. ముందుగా మంత్రికి ఎమ్మెల్యేకి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దైద రవీందర్, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రజెండాతోనే పేదలకు ఉపాధి

**చిట్యాల, విశాలభారతి:** ఈ దేశాన్ని దోచుకుంటున్న మతోన్మాదులు పెట్టుబడిదారు లకు వ్యతిరేకంగా పేదలంతా ఐక్యమై సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేరడ, తాళ్ళవెళ్ళంల గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు, హమాలీలని కలిసి సిపిఎం అభ్యర్థి కి ఓటువేయాలని అభ్యర్థించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలను మరింత పేదలుగా మారుస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మే 13న జరిగే ఎన్నికలలో ప్రతి నిత్యం పేదల కోసమే పోరాడుతున్న ఎర్రజెండా అభ్యర్థికే మీ ఓట్లన్నీ వేసి గెలిపించడం ద్వారా ప్రజలందరి సమస్యలు తన గొంతు ద్వారా పార్లమెంటులో వినిపించడానికి అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నకిరేకంటి రాములు, కల్లూరి కుమారస్వామి, గ్రామ శాఖ కార్యదర్శులు పామనుగుళ్ళ దశరథ తదితరులు పాల్గొన్నారు.




# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించాలి

- పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్

**సూర్యాపేట, విశాలభారతి:** త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ, భద్రత పై పోలీసు నోడల్ అధికారులతో, ట్రైనీ ఐపిఎస్ అధికారి తో కలిసి సీఐ , ఎస్ ఐ లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలు, అక్రమ రవాణా అడ్డుకోవడం, స్వాధీనం వివరాలు, క్షేత్ర స్థాయిలో నిఘా, రూట్ మొబైల్స్ మార్గాల్లో భద్రత చర్యలు, చెక్ పోస్ట్ లలో తనిఖీలు, జిల్లాలో ఆకస్మిక రైడ్ లు, పాత నేరస్తులపై చర్యలు, ట్రబుల్ మాంగార్స్ బైండోవర్స్, ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసులు, కేంద్ర బలగాల నిర్వహణ, సిబ్బంది కేటాయింపులు మొదలగు అంశాలపై ఎస్పి సమీక్షించి అధికారులకు సలహాలు సూచనలు అందించారు. పోలీస్ నోడల్ అధికారులు నియోజకవర్గ స్థాయి సమీక్షలు నిర్వహించి ఏర్పాట్లలో లోపం తలెత్తకుండా పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అను పకడ్బందీగా అమలు చేయడం, ఎన్నికలకు, ఎన్నికల సామాగ్రికి, ఓటర్లకు భద్రత కల్పించడం ముఖ్యమని, ఎన్నికల విధుల్లో నీయమితులైన అన్ని స్థాయిల అధికారులతో సమన్వయంతో పని చేయాలని అన్నారు. సమాచారం ఎప్పటికప్పుడు చేరవేసుకునెలా ఉండాలి అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ మార్గాల్లో స్థితిగతులపై నిశితమైన అవగాహన కలిగి ఉండాలి, స్థానికత కలిగిన సిబ్బందిని పోలింగ్ బూత్ ల వద్ద, స్ట్రైకింగ్ ఫోర్స్ లనందు విధులకు కేటాయించవద్దు. ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సాధారణ విధులు, పిర్యాదు లపై కూడా దృష్టి సారించాలని అన్నారు. సమావేశంలో హుజూర్నగర్ నోడల్ అధికారి అదనపు ఎస్పి నాగేశ్వర రావు, సూర్యాపేట నోడల్ అధికారి డీఎస్పీ రవి, కోదాడ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, ట్రైనర్ ఐపియస్ అధికారి రాజేష్ మీనా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీరరాఘవులు సిబ్బంది ఉన్నారు.



# బెల్ట్ షాపులను నియంత్రించాలని కమీషనర్‌కి వినతి

**హైదరాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలో బస్తీలు, పల్లెల్లో బెల్ట్ షాపులు విచ్చల విడిగా ఉన్నాయని, వాటిని నియంత్రించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు),ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ కమీషనర్ ఇ. శ్రీధర్ కి వినతి పత్రం అందించారు. మంగళవారం నాంపల్లిలోని ఆబ్కారీ రాష్ట్ర కార్యాలయంకి సంఘ ప్రతినిధి బృందం వెళ్లి కమీషనర్ ను కలిశారు. గత ప్రభుత్వ హయాంలో బెల్ట్ షాపులు వేలల్లో వెలిసాయని, వాటిని అరికట్టక పోగా, విస్త్రత పరిచిందని, ప్రస్తుతం రాష్ట్రంలో బెల్టుషాపులు సుమారు 4 వేలకి పైగా ఉన్నాయని అన్నారు. దీనితో గ్రామాలు, నగరంలోని బస్తీలలో మద్యం ఏరులై పారుతుందని ప్రతినిధి బృందం పేర్కొంది. పాన్ షాపులు, కిరాణా షాపుల్లో సైతం విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారని, దీనితో టీనేజ్ యువత కూడా మద్యంకి బానిస అవుతున్నారని వివరించారు. నగరం, గ్రామాల్లో నేరాలు పెరగడానికి బెల్ట్ షాపులు కూడా ఒక కారణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెల్ట్ షాపులను నియంత్రిస్తామని హామి ఇచ్చినా, నేటికీ అమలులో లేదని అన్నారు. ఎన్నికల సీజన్ మూలంగా ఇంకా అధికం అయిందని, తక్షణమే బెల్ట్ షాపులను నియంత్రించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు డి స్వరూప, కె.ఎస్ ప్రదీప్, పిఓడబ్ల్యు పివైఎల్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మి భాయి, వరలక్ష్మి, ఎం. రవి కుమార్, బి.ఎస్ కృష్ణ, నాయకులు దేవమని, బంగారి శ్రీనివాస్, నిర్మల, ఏ.పీ.జె అబ్దుల్ కలాం రూరల్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షరిన్ సుల్తానా పాల్గొన్నారు.

# పరిశోధన కోసం అమెరికాకు గీతం ప్రొఫెసర్ డా. కటారి



**పటాన్ చెరు,విశాలభారతి:**అమెరికా (న్యూయార్క్) లోని సిజైన్ ఫార్మాస్యూటికల్స్ ఇంక్లో ఓ నెలన్నర రోజుల పాటు పరిశోధనలు చేపట్టేందుకు గాను హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పనిచేస్తున్న డాక్టర్ నరేష్ కుమార్ కటారి వెళ్లారు. ఈనెల 15 నుంచి మే 30వ తేదీ వరకు, 46 రోజుల పాటు ఆయన న్యూయార్క్ పరిశోధనలు చేపట్టనున్నట్టు స్కూల్ ఆఫ్ సెన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రాజా మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు..గీతం, సిజైన్ ఫార్మాస్యూటికల్స్ మధ్య విద్యాపరిశ్రమ సహకారాన్ని అభివృద్ధి చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశంగా తెలిపారు. తన సందర్శన సమయంలో డాక్టర్ కటారి 1 ఆప్టిమల్ మిక్స్చర్ డిజైన్ ఎల్సే అండ్ ఎంఎస్ని ఉపయోగించి ట్రేస్‌లెవల్ మ్యూటాజెన్స్, ఎన్డీఎస్ఆర్ఎతో కూడిన కోహోర్ట్ యొక్క సంశ్లేషణ, పరిమాణాన్ని అములు. చేయడంపై దృష్టిసారిస్తారన్నారు. అంతేగాక, ఎల్సి / ఎలిసీ ఎంఎస్ పద్ధతులు, ఓబీడీ ప్రోటోకాల్ ను ఉపయోగించి, పూర్తయిన మోతాదు రూపాల్లో క్షీణత మలినాలను, ప్రక్రియ సంబంధిత మలినాలను, విషపూరిత మలినాలను, జెనోటాక్సిక్ మలినాలను గుర్తించడానికి క్షీణత మెకానిజం మార్గాన్ని గుర్తించడం, అన్వేషించడం చేస్తారని వివరించారు. పరిశోధనల కోసం డాక్టర్ కటారి అమెరికాకు మరోమారు వెళ్లడంపై గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




# కీసరలో సాఫీగా జరిగిన సర్వ సభ్య సమావేశం

**విశాలభారతి,కీసర :** కీసర మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మల్లరాపు ఇందిరా లక్ష్మి నారాయణ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని గ్రామాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని ఎంపిటిసిలు ఎంపిపి దృష్టికి తీసుకొచ్చారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు సర్వ సభ్య సమావేశానికి హాజరయ్యారు.వైస్ ఎంపిపి సత్తి రెడ్డి మండలంలో ఎన్ని క్రషర్ మిషన్లు ఉన్నాయి వాటికి అనుమతులు ఉన్నాయా అంటే ఇంకా ఎంత కాలం ఉంది అలాగే పూర్తి సమాచారం ఇవ్వాలి అని మైనింగ్ అధికారి సైదులును అడిగారు.కీసర గ్రామంలో సర్వే నెంబరు 315 లో ప్రభుత్వ భూమి ఎంత ఉంది అలాగే అట్టి భూమిని సర్వే చేసి హద్దు రాళ్ళు ఏర్పాటు చేయాలని సహకారం సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి సమావేశంలో లేవనెత్తారు.యాదగిరి పల్లి గ్రామంలో జోరుగా నడుస్తున్న బెల్ట్ షాపులు ఎన్ని సార్లు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఎంపిటిసి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గ్యమ నాయక్,సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,వైస్ ఎంపిపి సత్తి రెడ్డి,ఎపిటీసీలు నారాయణ శర్మ,కిరణ్ జ్యోతి,పండుగ కవిత,వెంకట్ రెడ్డి,వెంకటేష్,అధికారులు ఎక్సైజ్ ఎస్ ఐ సంగీత, వ్యవసాయ అధికారి మాధవి,వైద్య అధికారి సరితా రెడ్డి,ఏంఈఓ శేషిధర్,చిన్న పరిశ్రమల అధికారి శేషి,ఇరిగేషన్ అధికారీ ప్రశాంత్,పంచాయితీ కార్యదర్శులు సురేష్ రెడ్డి,గీత శ్రీరాములు,నాయరణ తదితరులు పాల్గొన్నారు.



# దయాకర్ రెడ్డికి సంజీవ రెడ్డి శుభాకాంక్షలు

**మేడిపల్లి, విశాలభారతి:**మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి పుట్టినోజు సందర్భంగా మాజీ జడ్.పీ.టీ.సి,బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి పూల బొకేను అందజేసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,మోతె రాజు,తదితరులు పాల్గొన్నారు.



# పీజేఆర్ హయంలోనే కూకట్ పల్లి అభివృద్ధి

- **సీనియర్ కాంగ్రెస్ నేత పిజేఆర్ తనయ విజయ రెడ్డి**

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి. కాలనీలో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలోని అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రోడ్డు నెంబర్ 1, 2,3,4,5 తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ఒకవైపు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మరోవైపు దివంగత నేత పీజేఆర్ కుమార్తె విజయ రెడ్డిలు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళా సమస్యలను పరిష్కరించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి కోరారు. పీజేఆర్ కుమార్తె సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు విజయా రెడ్డి మాట్లాడుతూ గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న కూకట్ పల్లి నియోజకవర్గంగా అవతరించిందన్నారు. పీజేఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అధ్యక్షులు తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాపరెడ్డి, బషీర్, మోయిస్, సంజీవరావు, మేకల మైకేల్, సునీల్ యాదవ్, గొట్టి ముక్కల దేశాలు, మక్కల వెంకట్, భీమ్ రావు, ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి, కృష్ణ రాజ్ పుత్, మారుతి, అప్పారావు, రేష్మ, సంధ్యారాణి, మనీ, వాణి తదితరులు పాల్గొన్నారు.





# బీ-ఫారం అందుకున్న నీలం మధు ముదిరాజ్

- **ఎఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బీ-ఫారం**
- **పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు, మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, హరగోపాల్**

**పటాన్ చెరు,విశాలభారతి:**మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి రావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కి ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, వేం నరేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు జగ్గా రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హరగోపాల్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ బీఫారాంను నీలం మధు తీసుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్ చౌదరి మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ పరిధిలో గ్రౌండ్ అంతా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. మహానేత, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రతినిధి వహించిన మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకమన్నారు. ఇందిరా హాయంలోనే మెదక్ పార్లమెంటు పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఇక్కడ ప్రజలకు విరివిగా ఉపాధి అవకాశాలు దొరికి ఆర్థికంగా అభివృద్ధి చెందారని తెలిపారు. మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలనే కసితో క్యాడర్ అంతా పని చేస్తుందని తెలిపారు.

**కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు..**

నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేదింటి బిడ్డనైన తనను నమ్మి బీసీ వర్గాలకు ప్రాధాన్య తను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ప్రాతినిధ్యం వహించిన మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

- ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



# హనుమాన్ శోభా యాత్రలో షేట్కార్

**నారాయణఖేడ్, విశాల భారతి** హనుమాన్ జయంతి సందర్భంగా నారాయణఖేడ్లో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో జైరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ షట్కార్ పాల్గొన్నారు. ఆయన వెంట పిసిసి సభ్యులు కర్ణ శ్రీనివాస్, యువ నేత సాగర్ షట్కార్ పాల్గొన్నారు.



# రైతులకు మేలు చేసే ప్రభుత్వం మాది

- **పదేళ్లలో మూడింతలు మద్దతు ధర పెంచింది కాంగ్రెస్ పార్టీ**

**ఆర్మూర్, విశాల భారతి** గతంలో యూపీఏ హయంలో పదేళ్లలో రైతులకు వరి ధాన్యం పై మూడింతలు మద్దతు ధర పెంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అలాగే ఏక కాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేశామని రైతుల కోసం ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం పివిఆర్ భవన్ లో నియోజక వర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి అరవింద్ రైతులను మోసం చేస్తూ కల్లబొల్లి మాటలు చెప్తూ ఎన్నికల ముందు మోడీ తో పసుపు బోర్డ్ ఏర్పాటు చేస్తామని చెప్పించడని ఇదే అరవింద్ గెలిచినా ఐదేండ్లలో స్పైసెస్ బోర్డ్ గొప్ప అనీ చెప్పాడని గుర్తుచేశాడు. దేశంలో 60కి పైగా చక్కెర ఫ్యాక్టరీలు తెరిపించం అని చెప్తున్న అరవింద్ పార్లమెంటు నియోజవర్గంలో ఎందుకు తెరిపించలేదు అని ప్రశ్నించారు. కవిత అడుగు జాడల్లో అరవింద్ నడుస్తున్నడని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని భారీ మెజారిటీ తో గెలుపు కాయం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్, మున్సిపల్ ఛైర్మన్ వన్నెల్దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరు,విశాలభారతి:**హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్ చెరు పట్టణంలోని శాంతి నగర్, చైతన్య నగర్, రాం మందిర్ రోడ్డు, గౌతం నగర్ తదితర కాలనీలతో పాటు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో గల హనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భగవాన్ ఆంజనేయుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ గాయత్రి పాండు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, అశోక్, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మోటార్లు స్వాధీనం

**సూర్యాపేట, విశాలభారతి:** మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డ్ లలో ఇంటి నల్లా కనెక్షన్ లకు నేరుగా మోటార్లు పెట్టి నీటిని వాడుకుంటున్న గృహాల ను మంగళవారం స్పెషల్ డ్రయివ్ చేసి అక్రమంగా పెట్టిన మోటర్లను మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏ.ఈ వరుణ్ ,మున్సిపల్ నీటి సరఫరా ఎలక్ట్రికల్ సిబ్బందితో 16 మోటార్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టణ గృహా యజమానులు తమ ఇండ్లలో నల్లా కనెక్షన్ కు మోటార్లు నేరుగా పెట్టవోద్దు అని, పెట్టినచో ఇంటి నల్లా కనెక్షన్ కనెక్షన్ ను శాశ్వతంగా తొలిగించడం తో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు రూ 10000/ లు జరిమానా వేయడం జరుగుతుందన్నారు.




# ఏసీసీ కర్మాగారం పరిశీలించిన మేస్త్రీలు, కాంట్రాక్టర్లు

**నారాయణఖేడ్, విశాల భారతి** ఏసీసీ అదానీ సిమెంట్ వారి ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ లను ఏసీసీ సిమెంట్ వాడి ప్లాంటుకు తీసుకువెళ్లడం జరిగింది. అందులో భాగంగా సిమెంట్ ఉత్పత్తి ప్రక్రియలు, సాంకేతికత, నాణ్యతా ప్రమాణాలపై వారి అవగాహనను పెంపొందించే లక్ష్యంతో కాంట్రాక్టర్‌లు ఇటీవల సిమెంట్ తయారీ కర్మాగారం పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్శనలో, పాల్గొనేవారికి సిమెంట్ ఉత్పత్తి వివిధ దశల ద్వారా మార్గనిర్దేశం చేశారు. ముడి పదార్థం వెలికితీత నుండి తుది ఉత్పత్తి వరకు ఉత్పాదక ప్రక్రియలో ఉపయోగించిన అధునాతన యంత్రాలు, పరికరాలను వారు ప్రత్యక్షంగా చూశారు. పర్యావరణ బాధ్యత, వనరుల పరిరక్షణకు పాల్గొనేవారు వారి వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించడంలో మరియు వారి సంబంధిత రంగాలలో మరింత సమాచారంతో నిర్ణయాలు తీసుకునేలా చేయడంలో సిమెంట్ తయారీ ప్రక్రియలను ప్రత్యక్షంగా బహిర్గతం చేయడం యొక్క విలువను నొక్కిచెబుతూ, సమాచార మరియు ఆకర్షణీయమైన అనుభవానికి వారి ప్రశంసలను వ్యక్తం చేశారు. ఇందులో పాల్గొన్న మిక్కిలి అనుభవం కలిగిన కాంట్రాక్టర్లకు కంపెనీ తరపున ప్రశంస పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో APTG టెక్నికల్ హెడ్ సి ఏడుకొండలు, సేల్స్ ఆఫీసర్ మధుకర్, టెక్నికల్ ఇంజనీర్ పీ.వీ హేమంత్ కుమార్, కే రాజేష్ పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**మరిపెడ, విశాలభారతి:** మండల స్టేజి తండా గ్రామ పంచాయతీలో ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా స్టేజి తండ అంగన్వాడి సెంటర్లో టీచర్లు కుమ్మరి కుంట్ల జ్యోతి ,శ్రీలత,పద్మ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే(ఈసీసీఈ) ను నిర్వహించడం జరిగింది. టీచర్లు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పే మొట్టమొదటి దేవాలయం అంగన్వాడీ కేంద్రం చిన్నపిల్లలకు అమ్మ ఒడిలాంటిదని, పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు అంగన్వాడి కేంద్రమే పునాది అని, మూడు సంవత్సరాల పైబడిన పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో ఉండాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ బాలింతలకు, చిన్నారులకు పాలు,గుడ్లు, పోషకాహారం ,బాలామృతం వంటి లాంటివి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు ,బాలింతలు, చిన్నారులు స్టేజి తండా అంగన్వాడి టీచర్లు కుమ్మరి కుంట్ల జ్యోతి , శ్రీలత , పద్మ,అంగన్వాడి హెల్పర్లు లక్ష్మి ,శాంతమ్మ ,మంగమ్మ , పాల్గొన్నారు.



# విద్యార్థులుపై పట్టు సాధించాలి

- **హెచ్.ఎం విజయకుమారి**

**మిర్యాలగూడ, విశాలభారతి:** విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా పై తరగతులలో పట్టు సాధించేలా దృష్టి సారించాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్.ఎం ఎన్ విజయ కుమారి కోరారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల చివరి పని దినమైన మంగళవారంరోజు విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు అందజేసిన అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులందరూ భవిష్యత్తు గురించి అందమైన కలలు కంటూ కలల సాకారానికి ప్రయత్నించాలని, వచ్చే విద్యా సంవత్సరానికి మీ చుట్టుపక్కల ఉన్నటువంటి విద్యార్థినులను మన పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, చంద్రకళ, అస్మతార,సువర్ణ, గోపారపు రాజు పాల్గొన్నారు.

# దోమల బెడద నుండి కాపాడండి



**ఆర్మూర్,విశాల భారతి** నందిపేట్ మండలంలోని మయాపూర్ గ్రామంలో డ్రైనేజీ లేక నీరు నిల్వ కావడం వలన వార్డ్ లో ఉన్న ప్రజలు దోమల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమ కాటుకు గురై అనారోగ్యం బారిన పడక ముందే సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు. మాజీ పాలక వర్గం ప్రజా ప్రతినిధి ఇంతకు ముందు పాత డ్రైనేజీని తీసి వేసి ఇక్కడ ఉన్న హైడర్ ను (రాళ్లను) తీసుకుపోయి వైకుంఠ దామం నిర్మాణానికి ఉపయోగించుకున్నారని ప్రజలు చర్చించు కుంటున్నాను.




# పాఠశాలకు వాలిబాల్స్ పంపిణి

**సైదాపూర్, విశాల భారతి:**క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకునూరు పాఠశాలకు మూడు వాలీబాల్ లు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి తెలిపారు. మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి చేతుల మీదుగా విద్యార్థులకు వాలిబాలను పంపిణీ చేశారు. అనంతరం బొట్ల రామస్వామి మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎస్ జీఎఫ్ క్రీడల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ వారు క్రీడాకారులకు ప్రోత్సాహకంగా వాలీబాల్ లు ఇచ్చారని అన్నారు. గత సంవత్సరం వేసవి కాల శిక్షణ శిబిరాలను ఆకునూర్ పాఠశాలలో నిర్వహించామని తద్వారా వాలీబాల్ లో పిల్లలు రాణించారని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఆకునూరు ఉన్నత పాఠశాలలో వేసవికాలం వాలీబాల్ శిక్షణ శిబిరం ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాలీబాల్ లను పంపిణీ చేసిన క్రీడాజ్యోతి స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ హైదర్ పటేల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డిలకు వ్యాయామ ఉపాధ్యాయుడు భక్తు రాజకుమార్ కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శాంత కుమార్ సింగ్, బైరి సుధాకర్, రవీందర్ రెడ్డి, హన్మండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనలో మాజీ ఎమ్మెల్యే

**ఆర్మూర్, విశాల భారతి** నందిపేట్ మండలంలోని వన్నెల్ కె గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుని విగ్రహాన్ని, ద్వజ స్తంభాన్ని ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హాజరయ్యారు. భక్తులతో మాట్లాడిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నందిపేట్ మండల ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ లలితా కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత కంటి వైద్య శిబిరం




**కల్వకుర్తి, విశాల భారతి** శ్రీ వీరభద్ర కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని మార్చల గ్రామంలో నిర్వహించిన ఉచిత శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 120మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వారికి అతి తక్కువ ఖర్చుతో మందులు, కళ్ళజోళ్ళు అందిస్తామని అన్నారు. డాక్టర్ వీర భద్ర మాట్లాడుతూ మన శరీర భాగాల్లో కళ్ళు ఎంతో ప్రధానమైనవి అని వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోలని అన్నారు. ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించ వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఉరుకొండ మండలం మాదారం గ్రామంలో మారేపల్లి నాగమ్మ అనే మహిళ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా తక్షణసాయంగా రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం పలు ఆంజనేయస్వామి దేవాలయాల్లో దర్శించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.





# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం

- **కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్,**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం.**

**కూకట్ పల్లి, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్ రోడ్డు నెంబర్ వన్ లోని గాంధీ విగ్రహం నుంచి పాదయాత్ర ప్రారంభించి గడప గడపకు తిరుగుతూ విస్తృత పాదయాత్ర కార్యక్రమం నిర్వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఖైరతాబాద్ నియోజకవర్గ ఇంచార్జి విజయారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పేదల సంక్షేమానికి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో అధికారంలోకి రాగానే ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రభుత్వ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, శేరి సతీష్ రెడ్డి, సాదు ప్రతాప్ రెడ్డి, సంజీవ రెడ్డి, ఫణి కుమార్, అరవింద రెడ్డి, గొట్టిముక్కల దేశాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు సద్దాం మొయిజ్, కెపిహెచ్ బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కలికోట బాలరాజు, మహిళా డివిజన్ అధ్యక్షులు మారుతీ, జోజమ్మ, రేష్మ, వాణి, మణి, సంధ్య, అంజి రెడ్డి, పవన్, జిబిన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సెక్టర్ అధికారులకు అవగాహన కార్యక్రమం

**కల్వకుర్తి, విశాల భారతి** రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహించే 27 మంది సెక్టర్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రాజస్వ మండలాధికారి, కల్వకుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ అధికారి అధ్యక్షతన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుంచి మే నెల 8వ తేదీ వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లీప్ లు బూత్ లెవెల్ అధికారుల ద్వారా సంబంధిత ఓటర్లకు పంపిణీ జరుగుతుందని దీనిని సెక్టార్ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పది నిమిషాలు చర్చించినట్లు తెలిపారు.



# రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి రియల్ ఎస్టేట్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అధ్యక్షునిగా బండారి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు వెన్న చంద్రమోహన్, ఉపాధ్యక్షులుగా బాదేపల్లి కృష్ణయ్య గౌడ్, జంపుల రవీందర్, ఎస్ కే వాహెద్, చిత్తారి శ్రీనివాసులు, ఎండి జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా సర్తాజ్, సహాయ కార్యదర్శులుగా నవాజ్ ఖాన్, తాండ్ర అంజి యాదవ్, గజ్జ శేఖర్ గౌడ్, కోశాధికారిగా నారాణి శ్రీనివాసులు, ముఖ్య సలహాదారులుగా మదన మురళి, అమ్రాబాద్ సురేష్, కొండేటి యాదగిరి, మరుపాకుల శ్రీనివాస్ గౌడ్, రహీమ్ ఖాన్, బూరుగుల రాములు, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభినందనలు తెలిపారు.



# మెరుగైన వైద్య సేవలందించాలి

**భీమదేవరపల్లి, విశాల భారతి** ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్ఓ డా. సాంబశివరావు అన్నారు. మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. పి హెచ్ సి లో అందిస్తున్న వైద్యసేవల గురించి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రెహమాన్ ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, వీదుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, దినేష్ కుమార్, రమేష్, కేఎల్ఎన్ స్వామి, సృజన, విమల, గీశ్, పాషా, మౌనిక, సుధీర్ పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి



**భీమదేవరపల్లి విశాల భారతి** నర్సరీల్లో పెంచుతున్న మొక్కల పెంపకంలో జాగ్రత్తలు పాటించి వర్షాకాలం నాటికి నాటేందుకు సిద్ధంగా ఉంచాలని డీఆర్డీఓ నాగపద్మజ సూచించారు. మండలంలోని వంగర గ్రామంలోని నర్సరీని మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలం నాటికి మొక్కలను నాటేందుకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి రోజూ ఉదయం సాయంత్రం నీల్లు పట్టించాలని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిలోకి వలసలు

**ఆర్మూర్, విశాల భారతి** బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీలోకి ఆర్మూర్ నియోజకవర్గంలో భారీగా చేరికలు జరుగుతున్నవి. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ ప్రస్తుత సొసైటీ చైర్మన్ పులమంతి గంగారం అంకాపూర్ లో ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి నివాసంలో మంగళవారం బీజేపీ అలూర్ మండల అధ్యక్షుడు గిరీష్ అధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. వారికి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీజేపీ లో చేరినట్లు తెలిపారు. గంగారాంతో పాటు వార్డ్ మెంబర్ గొల్ల మోహన్, ప్రైమరీ స్కూల్ చైర్మన్, వెన్నెల సాయన్న, బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, యడ్ల ఆదాం బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ యడ్ల ఆదాం, బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నవాతే సాయాన్న, బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త నూకల శ్రీనివాస్ (సచిన్ ),వీరితో పాటు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రలాయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



**సిరికొండ, విశాల భారతి** సిరికొండ మండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. కిడ్స్ పార్క్ స్కూల్లో పిల్లలు రాసిన ఎగ్జామ్స్ లో అత్యుత్తమ మార్కులు కనబరిచినటువంటి విద్యార్థులకు జ్ఞాపికను, గోల్డ్ మెడల్ తో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ.. పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు కనబరిచినటువంటి విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించి, భవిష్యత్తులో అత్యున్నతమైన స్థాయిలో ఉండాలని పిల్లలకు సూచించారు. రేపటి నుండి వేసవి సెలవులు ఉండడంవల్ల పిల్లలను బయటకు వెళ్లనివ్వకుండా తల్లి దండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే అధిక ఉష్ణోగ్రతలవల్ల ఎండ దెబ్బ తగిలే ప్రమాదముందని తల్లి దండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఆసిఫ్, షకీల్ ,ఫెరోజ్ ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

**ధర్పల్లి, విశాల భారతి** ధర్పల్లి మండలం లోని దమ్మన్నపేట్ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు ఉదయాన్నే ఆంజనేయ స్వామి వారికి సింధూరము అద్ది జిల్లేడు దండలు మల్లెపూల దండలు వేసి అందంగా అలంకరించారు. అనంతరం నవ దంపతులచే యజ్ఞము నిర్వహించారు. భజన భక్తులు రామనామ భజనలు పాడగా కార్యక్రమానికి వచ్చిన భక్తులు ఆనంద పరవశం అయ్యారు.ఈ సందర్భంగా పురోహితులు ఆనంద్ మాట్లాడుతూ.. హనుమాన్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరము గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని ఇట్టి ఆధ్యాత్మిక కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చిన ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# నామినేషన్ దాఖాలు చేసిన నివేదిత



**విశాలభారతి,కంటోన్మెంట్:** కంటోన్మెంట్ ఉప ఎన్నిక భరి లో నిలిచిన భారత రాష్ట్రసమితి అభ్యర్థి నివేదిత నామినేషన్ దాఖలు చేశారు. హంగులు ఆర్భాటలకు అతీతంగా సాదా సీదాగా తల్లితో కలిసి నామినేషన్ వేశారు. కంటోన్మెంట్ బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్ ధ్రువపత్రాలు అందజేశారు..సాయన్న వారసురాలిగా బరిలో నిలిచిన నివేదిత ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని టిఆర్ఎస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
7
బుధవారం,
24.04.2023
హైదరాబాద్
vishalabharathi Telugu Daily

## 'జై హనుమాన్' నుంచి బ్రాండ్ న్యూ పోస్టర్




పాన్ ఇండియా సంచలనం 'హనుమాన్' తర్వాత విజనరీ ప్రశాంత్ వర్మ దేశవ్యాప్తంగా సుపరిచితమయ్యారు. క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU) నుండి మరో ఎపిక్ అడ్వెంచర్‌ను మన ముందుకు తీసుకువస్తున్నారు. 'జై హనుమాన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ చిత్రం హనుమాన్‌కి సీక్వెల్. ఇది ప్రీక్వెల్ ముగింపులో అనౌన్స్ చేశారు. స్క్రిప్ట్ ఇప్పటికే లాక్ చేశారు. సినిమా పెద్ద కాన్వాస్‌పై రూపొందనుంది. ఈ చిత్రంలో ప్రముఖ తారాగణం, సాంకేతిక నిపుణులు భాగం కానున్నారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం రోజున సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులను ప్రారంభించిన దర్శకుడు హనుమాన్ జయంతి సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో లార్డ్ హనుమాన్ కొండపై చేతిలో గదతో నిలబడి ఉన్నారు. హనుమ ను సమీపించే డ్రాగన్ అగ్నిని పీల్చుకుంటుంది. డ్రాగన్‌లను తొలిసారిగా ఇండియన్ స్క్రీన్‌పైకి తీసుకొస్తున్నారు ప్రశాంత్ వర్మ. టాప్‌ఎండ్ VFX , ఇతర సాంకేతికతలతో మనం ఎలాంటి అనుభవాన్ని పొందబోతున్నామో పోస్టర్ హింట్స్ ఇస్తోంది.

జైలర్ మ్యాసీవ్ సక్సెస్ తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ తన 'LCU' తో వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్న సంచలన దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో చేతులు కలిపారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రం #Thalaivar171 పవర్ ప్యాక్డ్ టీజర్ ద్వారా టైటిల్ రివీల్ చేశారు ఈ చిత్రానికి 'కూలీ' అని పేరు పెట్టారు, టీజర్ సూపర్ స్టార్ రజనీకాంత్‌ను స్టైలిష్, యాక్షన్-ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. అతను గోల్డ్ స్మగ్లర్ల డెన్ లోకి ప్రవేశిస్తాడు. బంగారు గడియారాలతో చేసిన గొలుసుతో వారిని తుక్కుగా కొడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ ముఠా బాస్‌ని ఫోన్ లో వార్నింగ్ ఇస్తాడు. సూపర్‌స్టార్‌కి ఇది లోకేష్ కనగరాజ్ మార్క్ ఇంట్రడక్షన్. కూలీ పూర్తి యాక్షన్‌తో నిండిపోతుందని, రజనీకాంత్ తన వింటేజ్ అవతార్‌లో కనిపిస్తారని టీజర్ హామీ ఇచ్చింది. అనిరుధ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా వుంది. 2025లో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.




## #Thalaivar171 కూలీ టైటిల్ టీజర్ విడుదల



## స్టైలిష్ చైన్ చాటున శ్రద్ధ స్టన్నింగ్ షో

శ్రద్ధా దాస్.. తెలుగు ఆడియన్స్ లో ఈమెకు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉన్న విషయం తెలిసిందే. యాక్టింగ్ కంటే తనదైన గ్లామర్ తో ప్రేక్షకులను ఫిదా చేసింది ఈ అమ్మడు. అల్లరి నరేష్ హీరోగా నటించిన సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది శ్రద్ధా దాస్. ఈ చిత్రంతో కెరీర్ పరంగా భారీ సక్సెస్ అందుకోకపోయినా.. అందాల భామగా ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. ఆ తర్వాత ఆర్య2తో పాపులర్ అయింది ఈ బ్యూటీ. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన ఆర్య సినిమా తర్వాత శ్రద్ధకు వరుస అవకాశాలు వచ్చాయి. కానీ స్టార్ హీరోయిన్ మాత్రం కాలేకపోయింది. ఈ సీనియర్ బ్యూటీ.. తెలుగు సినిమాలతో పాటు హిందీ చిత్రాల్లో కూడా మెరిసింది. లాహోర్, దిల్ తో బచ్చా హై, తీన్ పహేలియా వంటి సినిమాల్లో నటించింది. ఇటీవల నిరీక్షణ మూవీతో అలరించిన శ్రద్ధ.. పారిజాత పర్వంతో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్వరలో ఆమె నటించిన తెలుగు సినిమా అర్థం విడుదల కానుంది. బెంగాలీ, కన్నడ, హిందీలో కూడా వరుసగా అవకాశాలు దక్కించుకుంటోంది. మరోవైపు వెబ్ సిరీసులతో కూడా దూసుకుపోతోంది శ్రద్ధా దాస్. ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ లో వరుసగా ఛాన్సులు కొట్టేస్తోంది. ఖాకీ బీహర్ ఛాప్టర్ వెబ్ సిరీస్ లో శ్రద్ధ పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటి వరకు దాదాపు 40కు పైగా చిత్రాల్లో యాక్ట్ చేసి అలరించింది శ్రద్ధా దాస్. ఇక సోషల్ మీడియాలో అయితే.. శ్రద్ధ రూటే వేరు. గ్లామర్ గేట్లు ఎత్తేసి నెటిజన్లను అలరిస్తుంటోంది. కుర్రకారుకు మైకం తెప్పించే స్టిల్స్ ను పోస్ట్ చేస్తుంటోంది. కెమెరా ముందు రొమాంటిక్ ఫోజులిస్తూ సెగలు పుట్టిస్తుంటోంది. తన అందాలతో పరేషాన్ చేస్తుంటోంది. నెట్టింట ఎప్పుడూ శ్రద్ధ పిక్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి గ్లామర్ ట్రీట్ ఇచ్చింది శ్రద్ధా దాస్. రెడ్ బ్లౌజ్ , లాంగ్ మిడ్డీలో దిగిన పిక్స్ షేర్ చేసింది. ట్రెండీ నెక్ సెట్ చాటున ఎద అందాలతో కవ్విస్తోంది శ్రద్ధ. కొంటె చూపులతో కుర్రాళ్ల మతిపోగొడుతోంది. దీంతో మరోసారి ట్రెండ్ అవుతోంది శ్రద్ధ. ఎన్నిసార్లు చూసినా తనివి తీరని విధంగా అమ్మడి పోజులు ఉన్నాయని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. గ్లామర్ షోకు ఫిదా అయ్యామని అంటున్నారు. శ్రద్ధను చూసి మైమరిచిపోతున్నామని చెబుతున్నారు. మరి శ్రద్ధ తన కొత్త సినిమాలు, వెబ్ సిరీసులతో ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి.



## గంగోత్రి పాప కిల్లర్ లుక్.. !

గంగోత్రి సినిమాలో చైల్డ్ యాక్టర్ గా నటించిన పిల్లికళ్ల చిన్నారిని అంత ఈజీగా ఎవరూ మరిచిపోరు. ప్రస్తుతం ఆ చిన్నారి హీరోయిన్ గా టాలీవుడ్ లో బిజీ అయ్యేలా అడుగులు వేస్తోంది. ఈమె అసలు పేరు కావ్య కళ్యాణ్ రామ్. మాసూద అనే హర్రర్ మూవీతో హీరోయిన్ గా సక్సెస్ కొట్టి లక్కీ గర్ల్ అనిపించుకుంది. తరువాత బలగం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ని ఖాతాలో వేసుకుంది. ఆమె చేస్తున్న సినిమాలు వరసగా సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్ దర్శక, నిర్మాతల ఫోకస్ కావ్య కళ్యాణ్ రామ్ మీద పడింది. బలగం తర్వాత ఉస్తాద్ అనే సినిమాలో శ్రీసింహకి జోడీగా నటించింది. ఈ మూవీ డిజాస్టర్ అయ్యింది. ప్రస్తుతం ఈమె హీరోయిన్ గా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయంట. ఓ చెలియా అంటూ ఒక ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ తో కూడా ఆకట్టుకుంది. కావ్య కళ్యాణ్ రామ్ సినిమాలకు ఈ మధ్య గ్యాప్ ఇచ్చినా కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో వీడియోలు, ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. ఈ బ్యూటీకి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఎక్కువగానే ఉంది. క్యూట్ లుక్స్ తో బొబ్లీగా ఉండే కావ్యని ఇన్ స్టాగ్రామ్ లో 3.61 లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా కావ్య కళ్యాణ్ రామ్ ఇన్ స్టాగ్రామ్ లో ఓ గ్లామరస్ ఫోటోషూట్ షేర్ చేసింది. స్లీవ్ లెస్ లాంగ్ ఫ్రాక్ ధరించింది. ఇందలో నడుము అందాలు కనిపించేలా అదిరిపోయే భంగిమలతో పోజులు ఇచ్చింది. ఈ స్టిల్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్ లో చాలా ఘాటుగా గా ఉన్నారంటూ నెటిజన్లు ఇన్ స్టాగ్రామ్ లో కామెంట్స్ చేస్తున్నారు. ఎక్స్ ప్రెషన్ అద్భుతంగా ఉందంటూ కిల్లర్ లుక్స్ అని పలువురు పాజిటివ్ గా ప్రశంసిస్తున్నారు. అలాగే ఆమె నుంచి హీరోయిన్ గా నెక్స్ట్ రాబోయే సినిమా కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ అమ్మడు గతంలో అల్లు అర్జున్ పక్కన హీరోయిన్ గా చేయాలనుందనే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. అలాంటి స్టార్ తో జతకట్టే అవకాశం కావ్యకి వస్తే కచ్చితం స్టార్ హీరోయిన్ గా మారిపోవడం పక్కా. ఇక మొన్నటి వరకు కాస్త బబ్లీ గా కనిపించిన కావ్య తాజాగా షేర్ చేసిన పిక్స్ లో కాస్త స్లిమ్ అయినట్లు కనిపిస్తోంది. మరి ఈ లుక్స్ ద్వారా అమ్మడు కొత్త ప్రాజెక్ట్స్ లలో ఛాన్స్ లు అందుకుంటుందో లేదో చూడాలి.



## సందీప్ కిషన్, త్రినాధ రావు నక్కిన #SK30 గ్రాండ్ గా లాంచ్

'ఊరు పేరు భైరవకోన' విజయాన్ని ఆస్వాదిస్తున్న హీరో సందీప్ కిషన్ తన ల్యాండ్‌మార్క్ 30వ చిత్రం #SK30 కోసం ధమాకా దర్శకుడు త్రినాధ రావు నక్కినతో చేతులు కలిపారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ , హాస్య మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి వరుస హిట్‌లను అందించిన ప్రొడక్షన్ హౌస్ వారి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్‌లను పూర్తి చేయబోతోంది. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని రాజేష్ దండా నిర్మిస్తుండగా, బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఈ రోజు, #SK30 గ్రాండ్‌గా ప్రారంభమైయింది. ముహూర్తం వేడుకకు విజయ్ కనకమేడల కెమెరా స్విచాన్ చేయగా, దిల్ రాజు క్లాప్ కొట్టారు. అనిల్ సుంకర తొలి షాట్‌కి గౌరవ దర్శకత్వం వహించారు. త్రినాధరావు నక్కిన విజయవంతమైన ప్రయాణంలో భాగమైన రచయిత ప్రసన్న కుమార్ బెజవాడ #SK30కి కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్ రైటర్‌గా పని చేస్తున్నారు. ఈ కొత్త సినిమా త్రినాథరావు నక్కిన, ప్రసన్నల మార్క్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.

## 'శబరి' నుంచి 'నా చెయ్యి పట్టుకోవే...' పాట విడుదల



వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శబరి'. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. తాజాగా 'నా చెయ్యి పట్టు కోవే...' పాటను విడుదల చేశారు. 'శబరి'ని పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్న విషయం ప్రేక్షకులకు తెలిసిందే. ఈ పాటను సైతం తెలుగుతో పాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళం... ఐదు భాషల్లో విడుదల చేశారు. 'శబరి'కి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన స్వరపరిచిన బాణీకి తెలుగులో రహమాన్ సాహిత్యం అందించారు. ఈ పాటను అమృతా సురేష్ పాడారు. 'శబరి మ్యూజిక్' ఛానల్ ద్వారా సాంగ్ విడుదలైంది. 'నా చెయ్యి పట్టుకోవే చిన్నారి మైనా... మబ్బుల్లో తేలిపోదా రివ్వు రివ్వునా... అంటూ సాగిందీ గీతం. వరలక్ష్మీ శరత్ కుమార్, సినిమాలో ఆమె కుమార్తెగా నటించిన నివేక్ష మీద ఈ పాటను తెరకెక్కించారు. కొడైకెనాల్ కొండల్లో అందమైన ప్రదేశాల్లో ఈ పాట చిత్రీకరణ చేశారు. తల్లీ కూతుళ్లు ఇద్దరూ విహార యాత్రకు వెళ్లే సమయంలో పాట వస్తుందని విజువల్స్ చూస్తుంటే అర్థం అవుతోంది. నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ... ''ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. వరలక్ష్మీ శరత్ కుమార్ గారి నటన చిత్రానికి ప్రధాన ఆకర్షణ. తల్లిగా ఆమె నటించిన తీరు, కుమార్తె కోసం పడే తపన ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. వరలక్ష్మీ శరత్ కుమార్ గారు తొలిసారి ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేశారు. తల్లీ కుమార్తె మధ్య సన్నివేశాలు అందర్నీ ఆకట్టుకుంటాయి. కథలో కీలకమైన సందర్భంలో ఈ సాంగ్ వస్తుంది. భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ ఇది. మే 3న పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అని చెప్పారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.